E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 18-07-2025 (వారం) గురువారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com




భార్యాబిడ్డల్ని హత్తుకొని భావోద్వేగం » 3లో

## తెలంగాణలో ఇంజినీరింగ్ బీ కేటగిరీ సీట్ల భర్తీకి రేపు నోటిఫికేషన్



ఈ కబురు,హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలలు బీ కేటగిరీ (యాజమాన్య కోటా) సీట్లను భర్తీ చేసుకునేందుకు ఈ నెల 19వ తేదీ నుంచి ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆ రోజు ఆయా కళాశాలలు నోటిఫికేషన్ జారీ చేస్తాయి. ఈ సీట్లకు సంబంధించి ప్రవేశాలను ఆగస్టు 10 నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి పేర్కొంది. ఈ మేరకు ఛైర్మన్ ఆచార్య బి.బాలకిష్టారెడ్డి గురువారం షెడ్యూల్‌ను విడుదల చేశారు.

తరువాయి 2లో

## అమ్రాబాద్‌లో 36 పెద్ద పులులు



నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ పులుల అభయారణ్యం (ఏటీఆర్)లో 36 పెద్ద పులులు ఉన్నట్లు టైగర్ రిజర్వు ఫీల్డ్ డైరెక్టర్ (ఎఫ్‌డీ) డాక్టర్ సునీల్ ఎస్ హిరమత్ తెలిపారు. » 3లో

## వచ్చే నెలలో మోదీ చైనా పర్యటన!

» గల్వాన్ లోయ ఘర్షణ తర్వాత తొలిసారిగా చైనాకు..

» షాంఘై సహకార సంస్థ సదస్సుకు హాజరు కానున్న ప్రధాని



ఈ కబురున్యూఢిల్లీ: ప్రధాని మోదీ వచ్చే నెలలో చైనాలో పర్యటించబోతున్నారు. ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో చైనాలోని తియాంజిన్ నగరంలో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్సీఓ) సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారని సమాచారం. 2020 జూన్‌లో జరిగిన భారత్, చైనా జవాన్ల భీకర ఘర్షణ తర్వాత మోదీ చైనాకు వెళ్తుండడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఆయన చివరిసారిగా 2019లో చైనాలో పర్యటించారు. గల్వాన్ లోయ ఘటన తర్వాత భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాలు క్షీణించాయి. సంబంధాలు పునరుద్ధరించుకోవాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ విషయంలో మోదీ చైనా పర్యటన కీలకమైన ముందడుగు అవుతుందని దౌత్య నిపుణులు అంచనా వేస్తున్నారు.

తరువాయి 2లో

## విలన్లు క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు: సీఎం రేవంత్

» ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

» నదీ జలాల విషయంలో భారత్–పాకిస్తాన్ మధ్యే చర్చలు

» కృష్ణా, గోదావరి జలాలపై మేం చర్చిస్తే తప్పేంటి?

» గతంలో చంద్రబాబుతో కేసీఆర్, హరీశ్‌రావు చర్చించలేదా?

» కేంద్రం చర్చకు పిలిస్తే ఢిల్లీకి రాకుండా ఫామ్‌హౌస్‌కు రావాలా?

» నీళ్ల ద్రోహి కేసీఆరే.. పదేళ్లలో కృష్ణాలో 1200 టీఎంసీలు పోనిచ్చిండు

» కేంద్రంతో కలిసి పనిచేసేందుకు సిద్ధం.. కొట్లాట నా చివరి అస్త్రం

» కేంద్రంతోపాటు ఏపీతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాం



### సినిమాల్లో విలన్లను ఆఖర్లో చంపుతారు.. 'కాళేశ్వరం' విషయంలోనూ మెల్లగా అరెస్టులు..

కేటీఆర్‌ది గంజాయి బ్యాచ్

ఈ కబురు,ఢిల్లీ: 'నదీ జలాల విషయంలో భారత్-పాకిస్తాన్ మధ్యే చర్చలు జరుగుతున్నాయి. నీటి పంపకాలపై రెండు దేశాలు మాట్లాడుకుంటున్నాయి. అలాంటప్పుడు కృష్ణా, గోదావరి నదీ జలాలకు సంబంధించిన అంశాలపై పొరుగు రాష్ట్రంతో మేం చర్చిస్తే తప్పేంటి. నదీ జలాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో చర్చలే వద్దన్న తరహాలో బీఆర్ఎస్ మాట్లాడటం విడ్డూరంగా ఉంది. 2015-16లో చంద్రబాబునాయుడుతో చర్చలకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ వెళ్లలేదా? ఇప్పుడు మేము వెళితేనే నొప్పొచ్చిందా?. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాలు కొనసాగాలి. మేము రాజకీయంగా బతకాలన్నది వారి కోరిక. అందుకే మా భేటీపై అక్కసు వెళ్లగక్కుతున్నారు. కేంద్రంతో కలిసి పనిచేసేందుకు కూడా మాకెలాంటి అభ్యంతరం లేదు.

నేనెవరికీ భయపడను. కేవలం సిస్టమ్‌కు మాత్రమే భయపడే వ్యక్తిని. నా ప్రాధాన్యత రాష్ట్రం. సమస్య ఉంటే చర్చలతో పరిష్కరించుకుంటా. కొట్లాట నా చివరి అస్త్రం. ఇదే ధోరణిలో కేంద్రంతో పాటు పక్క రాష్ట్రం ఏపీతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాం. కొట్లాడుకుంటూ పోతే పాలకులకు కాదు, ప్రజలకు నష్టం..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నదీ జలాల అంశంపై కేంద్ర జలశక్తి శాఖ నిర్వహించిన భేటీలో పాల్గొనేందుకు ఢిల్లీ వచ్చిన సీఎం గురువారం తన అధికారిక నివాసంలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. పలు అంశాలపై వివరంగా మాట్లాడారు. బీఆర్ఎస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

కేసీఆర్ రాజకీయ ప్రత్యర్థి మాత్రమే..

కేంద్ర జలశక్తి మంత్రి వద్ద సమావేశంలో బనకచర్లపై చర్చ జరగలేదు. జలశక్తి శాఖ తన ప్రకటనలో కూడా అదే చెప్పింది. ఆ భేటీ భవిష్యత్ కార్యాచరణకు రోడ్‌మ్యాప్ వంటిది. మేం పూర్తిగా కేంద్రానికి సహకరిస్తాం. వారి సహకారం తీసుకుంటాం. కలిసి పనిచేస్తాం. నిధులైనా, అనుమతులైనా అడగకపోతే ఎవరూ ఇవ్వరు. కాబట్టి అడిగి తీసుకుంటాం. కేంద్రం పిలిస్తే మీరెందుకు వెళ్తారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కేంద్ర పిలిస్తే ఢిల్లీకి రాకుండా, ఫాంహౌస్‌కు రావాలా? కేంద్రం వద్ద వాదన వినిపించకుండా, ఫాంహౌస్‌లో వాదించాలా? కేసీఆర్‌తో నాకు ఎలాంటి శత్రుత్వం లేదు, ఆయన నాకు కేవలం రాజకీయ ప్రత్యర్థి మాత్రమే. ఆయనతో

### నేడునాగర్‌కర్నూల్ జిల్లాలో సీఎం పర్యటన

తరువాయి 2లో

సానియా మీర్జాకు సెకండ్ మ్యారేజ్.. వరుడు టాలీవుడ్ హీరోనే..? » 6లో



నేను మీకు మాటిస్తున్నా.. మీరంతా డ్యాన్స్ చేస్తారు.. 'కూలీ' మూవీపై హైప్ పెంచిన పూజా హెగ్డే (పోస్ట్) » 5లో



నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు » 4లో



## తెలంగాణను చంద్రబాబుకు గురుదక్షిణగా ఇచ్చిన సీఎం



» ఢిల్లీలో తెలంగాణ జలాలను ఏపీకి తాకట్టు పెట్టారు

» పిరికిపందలా ఢిల్లీకి వెళ్లి చిట్‌చాట్‌లతో నాపై దుష్ప్రచారం

» నాపై డ్రగ్స్ కేసు ఉన్నట్లు దమ్ముంటే నిరూపించు

» రేవంత్.. క్షమాపణ చెప్పకుంటే తీవ్ర పరిణామాలు

» సిరిసిల్లలో కేటీఆర్ హెచ్చరిక

తరువాయి 2లో



పునరుత్పాదక విద్యుదుత్పత్తి పెంపునకు సహకరించండి » 3లో

## రేవంత్‌వి చెత్త ఆరోపణలు

» చీకటి బాగోతాన్ని కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్‌పై ఆరోపణలు

» మీడియాతో చిట్‌చాట్‌లో హరీశ్‌రావు

» మేం బనకచర్ల ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నాం

» ఆయన డ్రగ్స్ అంటూ మోకాలుకు, బోడిగుండుకు ముడి పెడుతున్నారు



తరువాయి 2లో

## బీఆర్ఎస్ నా దారిలోకి రావాల్సిందే!

» అన్నీ తెలిసే బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోంది

» నిపుణులతో చర్చించాకే నేను మద్దతిచ్చా

» మల్లన్న వ్యాఖ్యలపై స్పందించకపోవడం దారుణం

» దీన్ని ఆ పార్టీ నేతల విజ్ఞతకే నేను వదిలేస్తున్నా

» బనకచర్లను అప్పనంగా చంద్రబాబు చేతిలో పెట్టారు

» రేవంత్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి

» ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు

కొంత కాలంగా బీఆర్ఎస్ విధానాలపై పరోక్ష విమర్శ-లు చేస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. ఒక్క సారిగా దూకుడు పెంచారు. సొంత పార్టీపై ప్రత్యక్షంగా విమ-ర్శనాస్త్రాలు సంధించారు.

బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ సరైనదే




తరువాయి 2లో



బనకచర్లపై చర్చల వివరాలను బహిర్గతం చేయాలి » 3లో

## 'ఆగస్టు ఒకటిన మాకు డబ్బే డబ్బు': ట్రంప్ కీలక వ్యాఖ్యలు

» 3లో






పక్క రాష్ట్రంలో విలీనం కానున్న తెలంగాణలోని 14 గ్రామాలు.. స్పష్టం చేసిన మంత్రి » 3లో

మొదటి పేజీ తరువాయి

# విలన్లు క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు: సీఎం రేవంత్



**ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..**

**కేసీఆర్ రాజకీయ ప్రత్యర్థి మాత్రమే..**

కేంద్ర జలశక్తి మంత్రి వద్ద సమావేశంలో బనకచర్లపై చర్చ జరగలేదు. జలశక్తి శాఖ తన ప్రకటనలో కూడా అదే చెప్పింది. ఆ భేటీ భవిష్యత్ కార్యాచరణకు రోడ్‌మ్యాప్ వంటిది. మేం పూర్తిగా కేంద్రానికి సహకరిస్తాం. వారి సహకారం తీసుకుంటాం. కలిసి పనిచేస్తాం. నిధులైనా, అనుమతులైనా అడగకపోతే ఎవరూ ఇవ్వరు. కాబట్టి అడిగి తీసుకుంటాం. కేంద్రం పిలిస్తే మీరెందుకు వెళ్తారని బీఆర్‌ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కేంద్ర పిలిస్తే ఢిల్లీకి రాకుండా, ఫాంహౌస్‌కు రావాలా? కేంద్రం వద్ద వాదన వినిపించకుండా, ఫాంహౌస్‌లో వాదించాలా? కేసీఆర్‌తో నాకు ఎలాంటి శత్రుత్వం లేదు, ఆయన నాకు కేవలం రాజకీయ ప్రత్యర్థి మాత్రమే. ఆయనతో ఏ అంశంపై అయినా చర్చకు సిద్ధమే.

**అన్నీ అధ్యయనం చేశాకే 'ఇచ్చంపల్లి'..**

కేంద్ర ప్రభుత్వమే గోదావరి-కావేరి నదుల అనుసంధానంలో భాగంగా ఇచ్చంపల్లి-నాగార్జునసాగర్ ప్రతిపాదనను ఇచ్చిం ది. తెలంగాణ రాష్ట్రానికి ప్రయోజనం కలిగించేదైతే ఈ లింక్‌పై చర్చిస్తామని కేంద్రానికి చెప్పాం. ఎప్పుడో తయారు చేసిన డీపీఆర్ ప్రకారం అయితే దీనికి ఒప్పుకునేది లేదు. అది తయారయ్యాక ఎగువ రాష్ట్రాల్లో అనేక ప్రాజెక్టులు వచ్చేశాయి. కాబట్టి ప్రస్తుతం నీటి లభ్యత ఎంత ఉందో తేలాలి. వందేళ్ల రాష్ట్ర అవసరాలకు సరిపడా నీటి లభ్యత, అవసరాలు అన్నీ అధ్యయనం చేశాకే ముందుకెళ్తాం తప్ప గుడ్డిగా వ్యవహరించం.

**400 టీఎంసీలు చాలన్నది కేసీఆరే..**

నీళ్ల ద్రోహి కేసీఆరే. 2004-2014 వరకు శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి రోజుకు 4.1 టీఎంసీల చొప్పున నీళ్లు తరలించుకుపోతే, 2014-23 మధ్య ఆ సామరాధ్యాన్ని ఏకంగా 9.6 టీఎంసీలకు పెంచనిచ్చిం ది కేసీఆరే. అంతకుముందు ఉమ్మడి ఏపీలో పదేళ్లలో 727 టీఎంసీలు ఏపీ తరలించుకుపోతే, బీఆర్‌ఎస్ పదేళ్ల హయాంలో ఏకంగా 1,200 టీఎంసీల నీటిని ఏపీకి పోనిచ్చాడు. దీన్నిబట్టి నీళ్ల ద్రోహి ఎవరో తెలుస్తోంది. మరోవైపు 2023లో కృష్ణా జలాల్లో 400 టీఎంసీలు చాలు అన్నది కేసీఆరే.

గోదావరిలో 3వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయి. వాటిని వాడుకోండని ఏపీకి చెప్పింది ఆయనే. చేపల పులుసు తిని అది అరిగేదాకా కూడా ఆగకుండా నీళ్లు వాడుకోమని చెప్పారు. ఇదే సమయంలో 'కాళేశ్వరం' కూలిపోతే ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదు. మేం ఒక్కొక్కరిపై చర్యలు తీసుకుంటున్నాం. సినిమాల్లో విలన్లను ఆఖరిలో చంపినట్లు ఇక్కడా మెల్లిగా అరెస్టులు జరుగుతాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్ అరెస్టు చివర్లోనే జరిగింది కదా.

**42% రిజర్వేషన్ల అమలుపై ప్రత్యేక వ్యూహం**

2014కు ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించింది. 2014లో కేసీఆర్ అధికారంలోకి వచ్చాక 23 శాతానికి తగ్గించారు. రిజర్వేషన్లు 50శాతం దాటకూడదని 2018లో పంచాయతీరాజ్ చట్టాన్ని తెచ్చి బీసీలకు అన్యాయం చేశారు. ప్రస్తుతం 50 శాతం క్యాప్‌ను ఎత్తివేస్తున్నాం. 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు ప్రత్యేక వ్యూహం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను అమలు చేసి తీరుతాం.

కోర్టు ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు పెడతాం. అందుకే ఆర్డినెన్స్, మిగతా ప్రక్రియపై దృష్టి పెట్టాం. గుజరాత్, యూపీ, మహారాష్ట్రల్లో ముస్లింలకు రిజర్వేషన్లు తొలగించాక, తెలంగాణలో రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడాలి. రాష్ట్రంలో రెండేళ్ల తర్వాతే కొత్త నామినేటెడ్ చైర్మన్ పోస్టులు ఇస్తాం. అప్పటివరకు ప్రస్తుత కార్పొరేషన్లకు డైరెక్టర్లు, సభ్యులను భర్తీ చేస్తాం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కచ్చితంగా పోటీ చేస్తుంది.

**లోకేశ్‌ను కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిసినట్లు?**

'నేను అధికారికంగా చర్చలో పాల్గొంటే తప్పు అంటున్నారు. మరి ఇటీవల ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను కేటీఆర్ ఎందుకు కలిశాడు?, చీకట్లో కలవాల్సిన అవసరం ఏముంది?. లోకేష్‌తో భేటీ అయిన మాట వాస్తవం కాదా? చెప్పమనండి..' అని రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. లోకేశ్‌ను కలిసినట్లు మీకెలా తెలిసింది? మీరు కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారా? అని మీడియా ప్రశ్నించగా.. ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం తమకు లేదని ఆయన అన్నారు. ఆ విషయాన్ని మాకు కళ్ల ముందు ఉన్న వ్యక్తులే చెప్పారని తెలిపారు.

**కేటీఆర్‌ది గంజాయి బ్యాచ్**

కేటీఆర్‌ది గంజాయి బ్యాచ్ అని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 'ఆ గంజాయి బ్యాచ్ సవాల్ విసిరితే నేను స్పందించాలా? కేటీఆర్ బిజినెస్ భాగస్వామి కేదార్ రకరకాల డ్రగ్స్ వాడి దుబాయ్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. లిక్కర్‌లో కాక్‌టెయిల్ విన్నాం..కానీ ఇక్కడ గంజాయి, డ్రగ్స్ కాక్‌టెయిల్ అని వింటున్నాం. అతని ఫోరెన్సిక్ రిపోర్టును తెప్పించాం. సందర్భాన్ని బట్టి మీడియా ద్వారా బయటపెడతాం. అవసరమైతే అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. ఆయన బావమరిది ఫాంహౌస్‌లో సమీప గ్యాంగ్ అంతా గంజాయి, డ్రగ్స్ సేవిస్తూ పట్టుబడ్డారు. ఇలా కేటీఆర్ చుట్టూ ఉన్న వాళ్లంతా గంజాయి బ్యాచే..' అని సీఎం ఆరోపించారు.

మిగిలింది కేటీఆరే..

మున్సిపల్ శాఖలో అక్రమాలకు సంబంధించి కీలక అధికారి బాలకృష్ణ అరెస్టు అయ్యారని, ఇక మిగిలింది కేటీఆర్ మాత్రమేనని ముఖ్యమంత్రి అన్నారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో ఒక్కొక్కరూ బయటకు వస్తున్నారు. కేసు ప్రస్తుతం హైకోర్టులో ఉంది. గతంలో నా ఫోన్ ట్యాప్ అయిందని చెప్పిన కిషన్‌రెడ్డి ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదు? కొత్తగా ఫోన్ ట్యాపింగ్ కేసు కేంద్రానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఏడాదిన్నరగా ప్రభాకరావును కాపాడింది ఎవరు? ఇదే బీజేపీ, బీఆర్‌ఎస్ కాదా?..' అని రేవంత్ ప్రశ్నించారు.

మొదటి పేజీ తరువాయి

# రేవంత్‌వి చెత్త ఆరోపణలు



ఈ కబురు :బనకచర్ల విషయంలో ఢిల్లీ సమావేశంలో తన నిజ స్వరూపాన్ని బట్టబయలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, తన చీకటి బాగోతాన్ని కప్పి పుచ్చుకునేందుకు కేటీఆర్‌పై చెత్త వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి పక్కన ఉన్న వారంతా గార్బేజ్ (చెత్త) బ్యాచేనని, కాలుష్యం అధికంగా ఉండే ఢిల్లీలో రేవంత్‌రెడ్డి చెత్త వ్యాఖ్యలతో అది మరింత పెరిగిందని ఎద్దేవా చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు.

**బనకచర్లపై అబద్ధాలు చెబుతున్నారు..**

'బనకచర్ల ప్రాజెక్టు ఢిల్లీ భేటీ ఎజెండాలో ఉందని ఏపీ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు చెపుతుంటే, రేవంత్‌రెడ్డి అసలు చర్చకే రాలేదని అంటున్నారు. కేంద్ర జలశక్తి నిర్వహించిన సమావేశంలో బనకచర్లపై చర్చ జరిగినట్లు ఏపీలోని అన్ని పేపర్లలో వచ్చింది. లైయింగ్ సిండ్రోమ్ అనే వ్యాధితో రేవంత్‌రెడ్డి బాధ పడుతున్నాడు. అందుకే అబద్ధాలు చెపుతున్నాడు.

**కేటీఆర్ మీలా బ్యాగ్‌లు మోయలేదు..**

మేము బనకచర్ల గురించి మాట్లాడుతుంటే ఆయన డ్రగ్స్, గంజాయి అంటూ మోకాళ్లకు, బోడి గుండుకు ముడి పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డిలా కేటీఆర్ బ్యాగ్‌లు మోయలేదు. ఆయన చుట్టూ ఉన్నవారు కూడా బ్యాగులు మోసేవారే. పరిపాలన అంటే బ్యాగ్‌లు మోసుడు కాదని రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలి. కేటీఆర్‌ను లోకేశ్ అర్ధరాత్రి పూట కలిశాడని అంటున్నాడు. రాష్ట్రంలో అర్ధరాత్రి పూట గోడలు దూకే అలవాటు రేవంత్‌రెడ్డికే ఉంది. ఎవడో దుబాయ్‌లో చనిపోతే కేటీఆర్‌కు ఏం సంబంధం? కేటీఆర్‌పై చేసిన ఆరోపణలకు రుజువులు ఉంటే చూపించాలి. లేదంటే కేటీఆర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి..'అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

శాంతిభద్రతలు పూర్తిగా విఫలం 'కాంగ్రెస్ పార్టీ పాలనలో మలేరియా, డెంగ్యూ వంటి రోగాలతో గురుకుల పాఠశాలల విద్యార్థులు ఆస్పత్రుల్లో ఉంటున్నారు. మరోవైపు గ్రామాల్లో పాలన పడకేసింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలమయ్యాయి. మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఇంటిపై, నా క్యాంపు కార్యాలయంపై, పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై, సునీత లక్ష్మారెడ్డిపై, మర్రి రాజశేఖర్‌రెడ్డిపై దాడికి దిగుతున్నారు..'అని మాజీమంత్రి చెప్పారు. మా ఫోన్లతో పాటు విలేకరులవీ ట్యాప్ చేస్తున్నారు.. 'రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అండగా ఉంటున్నాడు కాబట్టే ఈడీ ఆయన్ను అరెస్టు చేయడం లేదు. మాపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు. ఇంటెలిజెన్స్ వ్యవస్థతో నిఘా పెట్టినా మాకేం కాదు. రేవంత్‌రెడ్డి బీఆర్‌ఎస్ నాయకుల ఫోన్లను ట్యాప్ చేస్తున్నాడు. విలేకరుల ఫోన్లు కూడా ట్యాప్ అవుతున్నాయి..'అని హరీశ్‌రావు ఆరోపించారు.

మొదటి పేజీ తరువాయి

# నేడు నాగర్‌కర్నూల్ జిల్లాలో సీఎం పర్యటన



ఈ కబురు ,ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించనున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో ని పెంట్లవెల్లి మండలం జటప్రోల్‌లో రూ.150 కోట్లతో 22 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

సీఎం హెలీకాప్టర్‌లో హైదరాబాద్ నుంచి బయలుదేరి.. జటప్రోల్ చేరుకుంటారు. ముందుగా గ్రామంలోని పురాతన మదనగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన, ఆ తర్వాత భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. సభలో ఇందిరా మహిళాశక్తి కింద స్వయం సహాయక బృందాల మహిళలకు వడ్డీలేని రుణాలను పంపిణీ చేయనున్నారు.

మొదటి పేజీ తరువాయి

# వచ్చే నెలలో మోదీ చైనా పర్యటన!



**-గల్వాన్ లోయ ఘర్షణ తర్వాత తొలిసారిగా చైనాకు..**

**-షాంఘై సహకార సంస్థ సదస్సుకు హాజరు కానున్న ప్రధాని**

ఈ కబురున్యూఢిల్లీ: ప్రధాని మోదీ వచ్చే నెలలో చైనాలో పర్యటించబోతున్నారు. ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో చైనాలోని తియాంజిన్ నగరంలో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్సీఓ) సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారని సమాచారం. 2020 జూన్‌లో జరిగిన భారత్, చైనా జవాన్ల భీకర ఘర్షణ తర్వాత మోదీ చైనాకు వెళ్తుండడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఆయన చివరిసారిగా 2019లో చైనాలో పర్యటించారు. గల్వాన్ లోయ ఘటన తర్వాత భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాలు క్షీణించాయి. సంబంధాలు పునరుద్ధరించుకోవాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ విషయంలో మోదీ చైనా పర్యటన కీలకమైన ముందడుగు అవుతుందని దౌత్య నిపుణులు అంచనా వేస్తున్నారు. మోదీ చైనా పర్యటన సందర్భంగా చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉంది. చైనాలో ఎస్సీఓ సదస్సు నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ సహా సభ్యదేశాల అధినేలతో మోదీ భేటీ అవుతారు. చైనా పర్యటన కంటే ముందు ప్రధానమంత్రి జపాన్‌లో పర్యటిస్తారని సమాచారం. మోదీ ప్రధానమంత్రి హోదాలో ఇప్పటిదాకా ఐదు సార్లు చైనాలో పర్యటించారు. దేశ విదేశాల్లో షీ జిన్‌పింగ్‌తో 18 సార్లు సమావేశమయ్యారు. మరోవైపు భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మంగళవారం చైనా అధినేత జిన్‌పింగ్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. భారత్-చైనా సంబంధాలపై వారు చర్చించారు.

# బీఆర్‌ఎస్ నా దారిలోకి రావాల్సిందే!

ఈ కబురు :కొంత కాలంగా బీఆర్‌ఎస్ విధానాలపై పరోక్ష విమర్శలు చేస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. ఒక్క సారిగా దూకుడు పెంచారు. సొంత పార్టీపై ప్రత్యక్షంగా విమర్శనాస్త్రాలు సంధించారు. బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకురావాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని, దీన్ని వ్యతిరేకించడం సరికాదంటూ బీఆర్‌ఎస్ తీరును తప్పుపట్టారు. తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలపై పార్టీ స్పందించకపోవడంపైనా ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నేతలు ఇప్పుడు కాకున్నా.. తర్వాతైనా తన దారిలోకి రావాల్సిందేనంటూ ఆమె వ్యాఖ్యానించడం.. రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికార పార్టీకి కవిత మద్దతు ఇస్తున్నారా? లేక బీసీ రిజర్వేషన్లపైనే మాట్లాడుతున్నారా? అసలు కవిత వ్యూహం ఏంటి? అన్న అంశాలపై గులాబీ శ్రేణుల్లో చర్చోపచర్చలు సాగుతున్నాయి. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో గురువారం ఆమె మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు వీలుగా ఆర్డినెన్స్ తేవడం సరైందేనని కవిత ప్రకటించారు. ''బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ కేంద్రానికి పంపిన బిల్లు, ప్రస్తుతం తీసుకొచ్చే ఆర్డినెన్స్... రెండూ వేర్వేరనే విషయం చెప్పకుండా బీఆర్‌ఎస్ వాళ్లు ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించడం విడ్డూరంగా ఉంది. 2018లో తెచ్చిన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తూ ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేసింది. ప్రభుత్వం తెచ్చే ఆర్డినెన్స్‌పై న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే నేను మద్దతు ఇస్తున్నా. ఈ విషయంలో చివరకు బీఆర్‌ఎస్ కూడా నా దారిలోకి రావాల్సిందే'' అని వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో రెండు బిల్లులు పెట్టాలని మొదట డిమాండ్ చేసింది కూడా తానేనని గుర్తు చేశారు. తనను ఉద్దేశించి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన అసభ్య వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ నేతలు నోరు మెదకపకోవడం దారుణమని, దీనిని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని వెల్లడించారు. మల్లన్నను జనాభా లెక్కల నుంచి తీసేశానని, ఆయనెవరో కూడా తనకు తెలియదని, ఆ ఎమ్మెల్సీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని పేర్కొన్నారు. కొప్పుల ఈశ్వర్ స్వయంగా బొగ్గు గని కార్మికుడని, ఆయనకు టీబీజీకేఎస్ బాధ్యతలు అప్పగించడాన్ని స్వాగతిస్తున్నానని కవిత వెల్లడించారు.



**సీఎం రేవంత్‌రెడ్డి బుకాయిస్తున్నారు**

తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో బనకచర్ల అంశమే లేదంటూ రేవంత్‌రెడ్డి బుకాయిస్తున్నారని కవిత ధ్వజమెత్తారు. అదే సమావేశంలో బనకచర్ల ప్రాజెక్టును చంద్రబాబుకు అప్పనంగా అప్పగించారని ఆరోపించారు. తెలంగాణ పట్ల బాధ్యత లేని రేవంత్‌రెడ్డికి సీఎం పదవిలో ఉండే అర్హత లేదని, ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తన స్కూల్.. బీజేపీలో అని, కాలేజీ.. టీడీపీలో అని, ఉద్యోగం కాంగ్రెస్‌లో అని చెప్పుకొన్న రేవంత్‌రెడ్డి.. ఇంకా కాలేజీలోనే ఉన్నానను కొని చంద్రబాబుకు గోదావరి నీళ్లను దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీ మీటింగ్‌లో శాలువాతో సన్మానం చేయించుకొని బలికా బక్రా అయ్యారని ఎద్దేవా చేశారు. ఆయన ఏమైనా నష్టం లేదని, తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలగడం ఆందోళనకరమన్నారు. ఈ సమావేశం ద్వారా సీఎం సాధించిందేమీ లేదని, టెలిమెట్రీ స్టేషన్లు ఇప్పటికే ఉన్నాయని, కేఆర్‌ఎంబీని ఏపీకి తరలించాలన్నది విభజన చట్టంలోనే ఉందని గుర్తు చేశారు. బనకచర్లతో ఏపీ ప్రజలకూ ఉపయోగం లేదని, తెలంగాణలోని తుపాకులగూడెం నుంచి నదుల అనుసంధానం చేపడితే రెండు రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బనకచర్ల ప్రాజెక్టు కడితే.. వచ్చే కమీషన్ల కోసమే ఈ ప్రాజెక్టుకు రేవంత్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని దుయ్యబట్టారు. ప్రభుత్వం బనకచర్లపై తగిన చర్యలు తీసుకోకుంటే కలిసి వచ్చే పక్షాలతో జాగృతి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. 21నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బనకచర్లతోపాటు బీసీ రిజర్వేషన్లపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణను చంద్రబాబుకు గురుదక్షిణగా ఇచ్చిన సీఎం



ఈ కబురు ,సిరిసిల్ల: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తొత్తుగా మారారని, తెలంగాణ ప్రయోజనాలను గురుదక్షిణగా తాకట్టు పెట్టేందుకు చూస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు విమర్శించారు. ఇక్కడ మాట్లాడుతున్న చిలుక రేవంత్‌రెడ్డి అయితే పలుకులు మాత్రం చంద్రబాబువని మండిపడ్డారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారం బీఆర్‌ఎస్ కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.ఆరు దశాబ్దాలుగా జరిగిన జలదోపిడీ ఒక ఎత్తయితే సీఎం రేవంత్‌రెడ్డి కోవర్టుగా మారి ఢిల్లీలో బుధవారం తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టడం ఒక ఎత్తు అని ధ్వజమెత్తారు. బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చ పెడితే సమావేశానికే వెళ్లను అని చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఎలా మీటింగ్‌కు పోయారని ప్రశ్నించారు. అసలు ఆదిత్యనాథ్‌ను సాగునీటి సలహాదారుగా పెట్టుకోవడమే పెద్ద తప్పు అన్నారు. కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వొద్దని అడ్డుకున్నదే చంద్రబాబు నాయుడు అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ రైతుల హక్కులను కాపాడడానికి బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఉన్నారని స్పష్టం చేశారు. బనకచర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే మరోసారి ఉద్యమానికి బీఆర్‌ఎస్ సిద్ధమవుతుందని హెచ్చరించారు.

**చంద్రబాబు కనుసన్నల్లో కేంద్రం**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చంద్రబాబు కనుసన్నల్లో నడుస్తోందని, తెలంగాణ జలవనరులను దోపిడీ చేయాలని చూస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండానే బనకచర్ల ప్రాజెక్టు కట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డికి తెలిసిందల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారమేనని ఎద్దేవా చేశారు. రాయలసీమ, ఆంధ్రా కూడా బాగుండాలని.. అదే సమయంలో తెలంగాణ నీటి వాటా తేలాలని కేసీఆర్ కోరుకున్నట్లు చెప్పారు. తమకు ఆంధ్రా ప్రజలతో గొడవ లేదని స్పష్టంచేశారు. వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని. కన్నెపల్లిలో మోటార్లను ఆన్ చేస్తే తెలంగాణలో కరువు ఛాయలు ఉండవని అన్నారు.

**డ్రగ్స్ కేసులో ఆధారాలు చూపాలి**

సీఎం రేవంత్‌రెడ్డి మీడియా చిట్‌చాట్ పేరుతో తనపై విషం చిమ్ముతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం కార్యాలయానికి గౌరవం ఇచ్చి ఇప్పటి వరకు సంయమనం పాటించానని, ఇకపై ఊరుకోబోనని స్పష్టంచేశారు. డ్రగ్స్ కేసులో తనపై విచారణ జరుగుతుందని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆధారం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. 'హైదరాబాద్‌లో నాతో ముఖాముఖి చర్చకు వచ్చే దమ్ము లేక ఢిల్లీకి వెళ్లి మరీ రేవంత్‌రెడ్డి నాపై బురద జల్లుతున్నారు. న్యాయస్థానాల పరిధి నుంచి తప్పించుకోవడానికే చిట్‌చాట్‌ల పేరుతో దొంగచాటు మాటలు మాట్లాడుతున్నారు. పిరికి దద్దమ్మలా చిట్‌చాట్‌ల పేరుతో నా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. ఇకపై వీటిని సహించేది లేదు. సీఎం చేసిన నిరాధార ఆరోపణలకు క్షమాపణ చెప్పాలి. డిమాండ్ చేశారు. లేదంటే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది'అని హెచ్చరించారు.

# తెలంగాణలో ఇంజినీరింగ్ బీ కేటగిరీ సీట్ల భర్తీకి రేపు నోటిఫికేషన్

ఈ కబురు,హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలలు బీ కేటగిరీ (యాజమాన్య కోటా) సీట్లను భర్తీ చేసుకునేందుకు ఈ నెల 19వ తేదీ నుంచి ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆ రోజు ఆయా కళాశాలలు నోటిఫికేషన్ జారీ చేస్తాయి. ఈ సీట్లకు సంబంధించి ప్రవేశాలను ఆగస్టు 10 నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి పేర్కొంది. ఈ మేరకు ఛైర్మన్ ఆచార్య బి.బాలకిష్టారెడ్డి గురువారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. కన్వీనర్ కోటా కింద 70% సీట్లను ప్రభుత్వం కౌన్సెలింగ్ ద్వారా భర్తీచేస్తున్న సంగతి తెలిసిందే. మిగిలిన 30 శాతాన్ని బీ కేటగిరీగా పిలుస్తారు. నిబంధనల ప్రకారం ఆ సీట్లను కూడా కన్వీనర్ కోటా ఫీజుతోనే మెరిట్ ఆధారంగా ఇవ్వాల్సి ఉండగా.. అధిక శాతం కళాశాలలు రూ.6 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు డొనేషన్ల పేరిట తీసుకొని సీట్లు విక్రయిస్తున్నాయన్న ఆరోపణలున్నాయి. కొన్ని కళాశాలలు 30 శాతంలో సగం సీట్లను ఎన్‌ఆర్‌ఐ/ఎన్‌ఆర్‌ఐ ప్రాయోజిత అభ్యర్థులకు కేటాయిస్తాయి. ఆ సీట్లకు గరిష్ఠంగా 5 వేల అమెరికన్ డాలర్లకు సమానంగా ఫీజు తీసుకోవచ్చు. అయితే డిమాండ్ లేకపోవడంతో సీఎస్‌ఈ, సంబంధిత బ్రాంచీలకు తప్ప మిగిలినవాటికి ఫీజులు సగానికిపైగా తగ్గిస్తున్నాయి.ఈసారి ముందుగా అనుమతి.. గత ఏడాది జులై 31న నోటిఫికేషన్ జారీకి విద్యామండలి అనుమతి ఇవ్వగా.. ఈసారి 12 రోజులు ముందుగా అనుమతి ఇచ్చినట్లు ఛైర్మన్ పేర్కొన్నారు. ప్రవేశాలు ఆలస్యమైతే విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లోను.. రాష్ట్రంలోని ప్రైవేటు, డీమ్డ్ వర్సిటీల్లోను చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. దానికితోడు కన్వీనర్ కోటాలో సీటు దక్కి.. ఫీజు చెల్లించిన తర్వాత బీ కేటగిరీలో చేరాలంటే కన్వీనర్ కోటాలో చెల్లించిన ఫీజు వెంటనే వాపస్ రాకపోవడం వల్ల విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నారని విద్యామండలి వర్గాలు చెబుతున్నాయి. అందుకే ఈసారి ముందుగా నోటిఫికేషన్ జారీకి అనుమతి ఇచ్చినట్లు పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో గత ఏడాది సుమారు 28 వేల మంది బీ కేటగిరీ ప్రవేశాలు పొందారు.

## 'ఆగస్టు ఒకటిన మాకు డబ్బే డబ్బు': ట్రంప్ కీలక వ్యాఖ్యలు





ఈ కబురు , వాషింగ్టన్ డీసీ: అమెరికా విధించిన సుంకాల గడువు తరుముకొస్తున్న తరుణంలో అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం తమతో ఒప్పందం కుదుర్చుకునేందుకు చేరువలో ఉందని ప్రకటించారు. బహ్రెయిన్ క్రౌన్ ప్రిన్స్ సల్మాన్ బిన్ హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫాతో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఒకటి తమకు ఒక ముఖ్యమైన రోజు కానున్నదని, ఆ రోజున తమ దేశానికి పెద్దమొత్తంలో డబ్బు వస్తుందని ట్రంప్ పేర్కొన్నారు.భారతదేశంతో తాము కొత్త వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్నట్లు చెబుతూనే, దీనిపై భారతదేశం అమెరికాల మధ్య చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ ఆ సమావేశంలో తెలిపారు. ఆగస్టు ఒకటిన తమ దేశానికి గణనీయంగా డబ్బు వస్తుందని, తాము పలు దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని ట్రంప్ ప్రకటించారు. ఇప్పుడు ఇంకో ఒప్పందం కుదరబోతోందని, అది బహుశా భారతదేశంతో కావచ్చని, దీనిపై చర్చల్లో ఉన్నామని ట్రంప్ పేర్కొన్నారు. వారికి తాము ఒప్పందానికి సంబంధించి, ఒక లేఖ పంపామని తెలిపారు. భారతదేశంతో ఒప్పందానికి తాము చాలా దగ్గరగా ఉన్నామని ట్రంప్ పేర్కొన్నారు.

భారత మార్కెట్లకు లబ్ధి చేకూర్చే ఒప్పందంపై అమెరికా పనిచేస్తోందని అన్నారు. కాగా భారత్ అమెరికా మధ్య జరుగుతున్న ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు (బీటీఏ) ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాల మేరకు ముందుకు సాగుతున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ప్రస్తుతం ఐదవ రౌండ్ చర్చలు జరుగుతున్నాయని ప్రభుత్వ అధికారులు ఏఎన్ఐకి తెలిపారు.

## పక్క రాష్ట్రంలో విలీనం కానున్న తెలంగాణలోని 14 గ్రామాలు..

### స్పష్టం చేసిన మంత్రి




**ఈ కబురు , మహారాష్ట్ర బార్డర్‌లో ఉన్న తెలంగాణ లోని 14 గ్రామాల ను త్వరలోనే మహారాష్ట్రంలో విలీనం చేయనున్నారు. ఈ మేరకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు మహారాష్ట్ర మంత్రి చంద్రశేఖర్ బవాంకులేఅధికారిక ప్రకటన చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజూరా, జీవతి తాలూకా లో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన 14 గ్రామాలను మహారాష్ట్రలో విలీనం చేస్తామని ప్రకటించారు.14 గ్రామాల ప్రజలు, అధికారులు, అన్నిపార్టీల నేతల డిమాండ్ మేరకు తాము ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అలాగే విలీనం చేయనున్న 14 గ్రామాలకు చెందిన రికార్డులూ. జమాబంది అన్ని మహారాష్ట్రలోనే ఉన్నాయని, తెలంగాణ వద్ద ఎటువంటి రికార్డులు లేవని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. తన ఆదేశాలతో విలీన ప్రక్రియ ప్రారంభం అయిందని తెలంగాణలో ఉన్న 14 గ్రామాలను చంద్రపూర్ జిల్లాలో అధికారికంగా కలపనున్నట్లు మంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పష్టం చేశారు.**

## మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం



ఈ కబురు , మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికను రూపొందించిందని.. ఈ మేరకు పథకాలను అమలుచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం హైదరాబాద్ నిజాం కళాశాలలో జాతీయ మహిళా కమిషన్ సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో 'లింగ సమానత్వం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి భట్టి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ''లింగ సమానత్వం, మహిళల ఆత్మగౌరవం కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా బలమైన పునాదులు వేశారు. రాజ్యాంగాన్ని మనం రక్షిస్తే.. అది మనల్ని రక్షిస్తుంది. మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో ఎదిగినప్పుడే ఆర్థిక, సామాజిక అసమానతలు తొలగిపోతాయని ప్రభుత్వం నమ్ముతోంది. మేం కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామంటే ప్రతిపక్షాలు ఎద్దేవా చేశాయి. మేం మాత్రం వెనక్కి తగ్గలేదు. మొదటి సంవత్సరమే రూ.21,632 కోట్ల మేర వడ్డీ లేని రుణాలను రాష్ట్రంలోని మహిళాసంఘాలకు అందించాం. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల వడ్డీలేని రుణాలిస్తాం. ప్రభుత్వం మహిళాసంఘాలతో 2 వేల మెగావాట్ల సౌర విద్యుదుత్పత్తి చేయాలని నిర్ణయించింది. ఈ సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించి.. ప్లాంట్లు ఏర్పాటు చేయించి.. ఆ విద్యుత్తును ప్రభుత్వమే కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. మహిళా సంఘాలతో 650 బస్సులు కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అద్దెకు ఇప్పించాం. అమ్మ క్యాంటీన్లు, గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకులు, ఇందిరమ్మ ఇళ్లు ఇలా.. అన్నీ మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నాం. నేను నిజాం కళాశాల పూర్వ విద్యార్థిని. కళాశాలలోని సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. పూర్వ విద్యార్థిగా ఒక రోజంతా నిజాం కళాశాలలో ఉండాలనుకుంటున్నా..'' అని భట్టి పేర్కొన్నారు. నేరెళ్ల శారద మాట్లాడుతూ మహిళా కమిషన్ ఎన్నో ఫిర్యాదులు స్వీకరించడంతోపాటు పరిష్కరించిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ ఏడాది కాలంలో పరిష్కరించిన సమస్యలు, సాధించిన విజయాలపై ముద్రించిన పుస్తకాన్ని కమిషన్ సభ్యులతో కలిసి ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యులు ఎస్.లక్ష్మి, రేవతిరావు, జి.పద్మ, ఉమాదేవి, ఈశ్వరీబాయి, షాహిన్ అఫ్రోస్, నిజాం కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, వైస్ ప్రిన్సిపాళ్లు రేణుక, ఎ.నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్లపై చర్చల వివరాలను బహిర్గతం చేయాలి



ఈ కబురు , హుజూరాబాద్ గ్రామీణం, పట్టణం, న్యూస్‌టుడే: బనకచర్ల జలవివాదంపై జరిగిన చర్చల వివరాలను రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బహిర్గతం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ''దిల్లీ సమావేశం తర్వాత రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ విషయమై నిపుణులతో కూడిన ఓ కమిటీని వేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. ఆ కమిటీ రెండు రాష్ట్రాల వాదనలను వింటుంది. జల వివాదంపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను సమావేశాలకు ఆహ్వానించడం కేంద్రం తొలి విజయం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో కేంద్రం పెద్దన్న పాత్ర పోషిస్తుందని అనటాన్ని స్వాగతిస్తున్నాం. జల వివాదాలపై భారత రాష్ట్ర సమితిచేస్తున్న ఆరోపణలు విడ్డూరంగా ఉన్నాయి. గతంలో భారత రాష్ట్ర సమితి సర్కారు అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుమ్మక్కై కృష్ణా జలాలను తాకట్టు పెట్టింది. ఇప్పుడు కాంగ్రెస్ అదే పంథాలో నడుస్తోంది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్ సహా మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై ఎన్ని కేసులున్నా, రాష్ట్ర ప్రభుత్వం దోషులుగా తేల్చలేకపోయింది. వీటన్నింటిపై సీబీఐ విచారణకు కోరితే కేంద్రం సిద్ధంగా ఉంది. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందం చేసుకున్నాయి'' అని సంజయ్ ఆరోపించారు.

## భార్యాబిడ్డల్ని హత్తుకొని భావోద్వేగం

ఈ కబురు , లఖ్‌నవూ: యాక్సియం4 మిషన్‌తో భారత రోదసి చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వ్యోమగామి శుభాంశు శుక్లా ఎట్టకేలకు తన కుటుంబాన్ని తిరిగి కలుసుకున్నారు. అమెరికాలోని హ్యూస్టన్‌లో తానున్న పునరావాస కేంద్రంలో భార్య కామ్నా, కుమారుడు కైశ్‌ను ఆయన బుధవారం కలిశారు. వారిని హత్తుకొని భావోద్వేగానికి లోనయ్యారు. సంబంధిత ఫొటోలను శుభాంశు ఇన్‌స్టాగ్రామ్‌లో స్వయంగా పోస్టు చేశారు. ''అంతరిక్షయానం అద్భుతం. చాలా రోజుల తర్వాత కుటుంబ సభ్యులను కలుసుకోవడం సైతం అంతే అద్భుతం. రోదసియానం కోసం రెండు నెలలు క్వారంటైన్‌లో గడిపాను. ఈ సమయంలో నా కుటుంబ సభ్యులను 8 మీటర్ల దూరం నుంచి చూడాల్సి వచ్చింది. చేతులపై సూక్ష్మక్రిములు ఉంటాయి కాబట్టి నాన్నను తాకొద్దని నా కుమారుడికి చెప్పేవారు. 'చేతులు కడుక్కొని నాన్నను తాకొచ్చా' అని మా బాబు నన్ను చూడటానికి వచ్చిన ప్రతిసారీ తన తల్లిని అడిగేవాడు. అది ఎంతో కష్టంగా అనిపించేది. ఇప్పుడు రోదసియానం పూర్తిచేసుకొని వారిని హత్తుకోవడంతో నిజంగా ఇంటికి వచ్చినట్లు అనిపిస్తోంది'' అని శుభాంశు తన పోస్టులో రాసుకొచ్చారు. ''కొన్నిసార్లు మనం బిజీగా ఉంటాం. మన జీవితాల్లోని వ్యక్తులు ఎంత ముఖ్యమైనవారో మర్చిపోతుంటాం. ఈరోజు నాకు ఎంతో ఇష్టమైనవారిని కలిశాను. అంతరిక్ష ప్రయాణాలు మాయాజాలంగా అనిపిస్తాయి. అయితే మనుషుల వల్లే అవి అలా మారాయి'' అని కూడా పేర్కొన్నారు.

**ఆరోగ్యంపై ఆందోళనకర పరిస్థితుల్లేవు: ఇస్రో**

శుభాంశు ఈ నెల 23 వరకూ క్వారంటైన్‌లోనే ఉంటారని కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. ఆలోగా ఆయనకు అన్ని వైద్య పరీక్షలు చేస్తారని, భూమిపై జీవనానికి తిరిగి అలవాటుపడే ప్రక్రియ కూడా పూర్తవుతుందని చెప్పారు. 24 నుంచీ శుభాంశు ఇస్రో, యాక్సియం, నాసాలతో మాట్లాడతారని పేర్కొన్నారు. మరోవైపు శుభాంశు ఆరోగ్యానికి సంబంధించి ఆందోళనకర పరిస్థితులేవీ లేవని ప్రాథమిక పరీక్షల్లో తేలినట్లు ఇస్రో గురువారం ఓ ప్రకటనలో తెలిపింది.

**భూమిపై జీవనానికి తిరిగి అలవాటు పడుతున్నాడు: శుభాంశు తండ్రి**

భూమిపై జీవనానికి శుభాంశు తిరిగి అలవాటు పడుతున్నారని ఆయన తండ్రి శంభు దయాల్ తెలిపారు. ఆయనకు స్వాగతం పలికేందుకు లఖ్‌నవూలో తాము ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. అయితే శుభాంశు రాకకు మరికొంత సమయం పడుతుందన్నారు. ఆయన ఎప్పుడొచ్చినా భారీస్థాయిలో వేడుక నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

**ఇష్టమైన ఆహారం వండిపెడతా: కామ్నా**

అంతరిక్షయానం తర్వాత శుభాంశును తిరిగి కలుసుకోవడం తనకు పెద్ద పండగలాంటిదని ఆయన భార్య కామ్నా అన్నారు. అంతరిక్షంలో ఉన్నప్పుడు శుక్లా ఇంటి ఆహారాన్ని చాలా మిస్సయ్యారని, ఇంటికొచ్చాక ఆయనకు ఇష్టమైన ఆహారం వండిపెడతానని పేర్కొన్నారు. ఐఎస్ఎస్ నుంచి శుభాంశు తనతో ఫోన్‌కాల్ మాట్లాడటం బాగా ఆనందాన్నిచ్చిందని ఆమె తెలిపారు.



## అమ్రాబాద్‌లో 36 పెద్ద పులులు



**ఈ కబురు ,మన్ననూర్ : నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ పులుల అభయారణ్యం (ఏటీఆర్)లో 36 పెద్ద పులులు ఉన్నట్లు టైగర్ రిజర్వు ఫీల్డ్ డైరెక్టర్ (ఎఫ్‌డీ) డాక్టర్ సునీల్ ఎస్ హిరమత్ తెలిపారు. నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ పులుల అభయారణ్యం (ఏటీఆర్)లో 36 పెద్ద పులులు ఉన్నట్లు టైగర్ రిజర్వు ఫీల్డ్ డైరెక్టర్ (ఎఫ్‌డీ) డాక్టర్ సునీల్ ఎస్ హిరమత్ తెలిపారు. రాష్ట్ర అటవీశాఖ ఆధ్వర్యంలో 2024-25 4వ ఫేజ్ పర్యవేక్షణ ఫలితాలను గురువారం ఆయన మీడియాకు తెలిపారు. నాలుగు నెలల వ్యవధిలో 10 అటవీ రేంజ్‌లలోని 797 లొకేషన్లలో 1594 సీసీ ట్రాప్ కెమెరాల ద్వారా ఈ పులులను గుర్తించినట్లు తెలిపారు.**

## పునరుత్పాదక విద్యుదుత్పత్తి

## పెంపునకు సహకరించండి

**తెలంగాణలో పునరుత్పాదక విద్యుదుత్పత్తిని పెంచేందుకు సహకరించాలని సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.**

- **ప్రభుత్వ సంస్థల నుంచి సంపూర్ణ సహకారం అందిస్తాం..**
- **సీఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ**



ఈ కబురు , తెలంగాణలో పునరుత్పాదక విద్యుదుత్పత్తిని పెంచేందుకు సహకరించాలని సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుదుత్పత్తి పెంపునకు తమ మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థల నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఈమేరకు సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి గురువారం లేఖ రాశారు. తమ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు ప్రధానంగా కోల్ ఇండియా, నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్.. తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో సౌర, పవన విద్యుత్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఈ ప్రాజెక్టుల కోసం వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10వేల కోట్లు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్ల అభివృద్ధితోపాటు అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ల అభివృద్ధికీ రెడీగా ఉన్నట్లు చెప్పారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూ సేకరణ, భూకేటాయింపునకు తెలంగాణ ప్రభుత్వ మద్దతు అవసరమన్నారు. ఈ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమున్నందున ప్రత్యేక చొరవ తీసుకోవాలని సీఎంను కిషన్‌రెడ్డి కోరారు. ఈ ప్రాజెక్టుల ఏర్పాటుకు అంగీకరించి సహకారం అందించాల్సిందిగా విన్నవించారు.

## హెచ్‌సీఏ అవకతవకలపై కొనసాగుతున్న సీఐడీ దర్యాప్తు

ఈ కబురు , హైదరాబాద్: హెచ్‌సీఏ అవకతవకలపై సీఐడీ దర్యాప్తు కొనసాగుతోంది. ఐదుగురు నిందితులను ఆరో రోజుల పాటు సీఐడీ కస్టడీకి మల్కాజిగిరి కోర్టు అనుమతించింది. ఈక్రమంలో హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, ట్రెజరర్ శ్రీనివాస్‌రావు, సీఈవో సునీల్, రాజేందర్ యాదవ్, కవితను సీఐడీ కస్టడీలోకి తీసుకోనుంది. నేటి నుంచి ఈ నెల 22 వరకు వారిని అధికారులు విచారించనున్నారు. నలుగురు నిందితులను చర్లపల్లి జైలు నుంచి, కవితను చంచల్‌గూడ జైలు నుంచి సీఐడీ కస్టడీకి తీసుకోనుంది. వీరిని విచారిస్తే హెచ్‌సీఏలో జరిగిన అవకతవకలకు సంబంధించి మరిన్ని వివరాలు వెలుగులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు.

## పాక్ సైన్యానికి ఊపిరాడనివ్వని బలోచ్ రెబల్స్..: 27 మంది పాక్ సైనికులు హతం



ఈ కబురు , బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైన్యానికి ఊపిరి ఆడనివ్వడం లేదు. గత రెండ్రోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. బీఎల్‌ఏకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఓ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా ఈ దాడి చోటుచేసుకొంది. మరో ఘటనలో క్వెట్టాలోని హజార్‌గంజ్‌లో ఐఈడీ పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్‌ఏ వెల్లడించింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికులను , బుధవారం గుజ్రోకొర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు బీఎల్‌ఏ ప్రకటించింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్లు చెప్పింది. సమీపంలోని సైనిక కాన్వాయ్‌ను స్నైపర్లు లక్ష్యంగా చేసుకోవడంతో.. ఆ కాన్వాయ్ అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇక ముగ్గురు బీఎల్‌ఏ దళ సభ్యులు చనిపోయినట్లు వచ్చిన వార్తలను ఖండించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ బలోచ్ రెబల్స్ మొత్తం 286 దాడులు చేశారు. ఈ క్రమంలో వివిధరకాల వ్యూహాలను అమల్లోకి తెచ్చారు. వీటిల్లో మూడు ఆత్మాహుతి దాడులు ఉన్నాయి. బీఎల్‌ఏ చేసిన మొత్తం దాడుల్లో 700 మందికి పైగా చనిపోయారు. 290 మందిని అదుపులోకి తీసుకొన్నట్లు బీఎల్‌ఏ చెబుతోంది. ఈ క్రమంలో 133 వాహనాలను లక్ష్యంగా చేసుకొంది. ఏకంగా ఓ రైలునే హైజాక్ చేసింది. దీంతోపాటు ఈ ఏడాది మొత్తం 45 వ్యూహాత్మక ప్రాంతాలను పాక్ నుంచి స్వాధీనం చేసుకొన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## పీపీఎఫ్‌లో పెట్టుబడి పెడుతున్నారా?..

# ఈ చిన్న ట్రిక్‌తో అధిక వడ్డీ

**అత్యంత ప్రజాదరణ పొందిన చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఒకటి. పెట్టుబడిదారులకు ప్రభుత్వ హామీతో పాటు మంచి రాబడి అందిస్తున్న పథకం ఇది. అయితే పీపీఎఫ్‌లో మీరు ఎంత పెట్టుబడి పెడుతున్నారనే దానికన్నా ఏ రోజున పెడుతున్నారనేది ముఖ్యం. ఈ విషయం చాలా తక్కువమందికి తెలుసు. కానీ ఈ చిన్న ట్రిక్ తెలిస్తే ఎటువంటి అదనపు పెట్టుబడీ లేకుండా అధిక వడ్డీ పొందొచ్చు. ఎలాగంటే?**

పీపీఎఫ్ ఖాతాలో ప్రతినెలా ఐదో తేదీ లోపు డిపాజిట్ చేయడం వల్ల అదనంగా నెల వడ్డీ లభిస్తుంది. పీపీఎఫ్‌లో ప్రతినెలా 5వ తేదీ నుంచి నెలాఖరు వరకు ఉన్న కనిష్ఠ బ్యాలెన్స్ పైనే వడ్డీ లెక్కిస్తారు. అంటే మీరు 5వ తేదీకి ముందు డిపాజిట్ చేస్తే ఆ నెల మొత్తం వడ్డీ లభిస్తుంది. ఒకవేళ 5వ తేదీ తర్వాత డిపాజిట్ చేసినట్లయితే ఆ నెలకు వడ్డీ రాదు. మీరు జులై 6న రూ.1.5 లక్షలు డిపాజిట్ చేస్తే ఆగస్టు నుంచి వడ్డీ లెక్కిస్తారు. అదే జులై 4న చేస్తే ఆ నెల వడ్డీ కూడా వస్తుంది. నెలనెలా డిపాజిట్ చేసే వారిపై ఈ ప్రభావం తక్కువే అయినా.. ఏక మొత్తంలో డిపాజిట్ చేసేవారు ఒక నెల వడ్డీ కోల్పోవాల్సి వస్తుంది.




**మీ పీపీఎఫ్ ఖాతాలో రూ.1.5 లక్షల మొత్తాన్ని డిపాజిట్ చేయాలనుకుంటే ఏ నెల అయినా ఐదో తేదీలోపు వెయ్యడం ఉత్తమం. దీనివల్ల ఆ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన అన్ని నెలలకూ వడ్డీ పొందొచ్చు. పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఏక మొత్తంలో డిపాజిట్ చేయాలనుకుంటే ఏప్రిల్ 5లోపు చేయడం ఉత్తమం. నెలవారీ డిపాజిట్ చేయాలనుకునేవారు ప్రతి నెలా ఐదో తేదీలోపు మీ బ్యాంకు ఖాతా నుంచి ఆటో డెబిట్ అయ్యే విధంగా చూసుకోండి. ఈ చిన్న టైమింగ్ మార్పుతో ఎక్కువ వడ్డీ పొందొచ్చు. 15 ఏళ్ల కాలపరిమితి కలిగిన ఈ స్కీమ్‌లో ప్రస్తుతం 7.1 శాతం వడ్డీ లభిస్తోంది. ఏటా గరిష్ఠ మొత్తం పెట్టుబడి పెడుతూ వెళ్తే అధిక వడ్డీ లభించడంతోపాటు.. 15 ఏళ్ల తర్వాత కూడా 5 ఏళ్ల చొప్పున పొడిగిస్తూ వెళితే పెద్ద మొత్తం సొమ్ము చేతికందుతుంది.**

## అదానీ విల్మార్ నుంచి నిష్క్రమించేందుకు

# రూ. 10 వేల కోట్లతో ఒప్పందం

సింగపూర్‌కు చెందిన విల్మార్ ఇంటర్నేషనల్‌తో కలిసి ఏర్పాటు చేసిన జాయింట్ వెంచర్ అదానీ విల్మర్ లిమిటెడ్ నుంచి అదానీ గ్రూప్ నిష్క్రమించనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఏడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్ నుంచి బయటకు వచ్చేందుకు వాటాను విక్రయం ఖరారైందని ప్రకటించింది. ఏడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్‌లో అదానీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు ఉన్న మొత్తం వాటాను అమ్ముతున్నట్టు తెలిపింది. దీనికోసం రూ. 10,874 కోట్లకు ఒప్పందం కుదిరినట్టు స్పష్టం చేసింది. అదానీ విల్మార్‌లో అదానీ కమోడిటీస్‌కు ఉన్న 30.42 శాతం వాటాలో 20 శాతం విల్మార్‌కు విక్రయించనుంది. మిగిలిన మొత్తాన్ని ముందుగా ఎంపిక చేసిన ఇన్వెస్టర్లకు అమ్మనున్నట్టు అదానీ ఎంటర్‌ప్రైజెస్ అధికారికంగా వెల్లడించింది. అదానీ కమోడిటీస్ తన వాటా కింద ఉన్న షేర్లను రూ. 275 చొప్పున విక్రయించాలని నిర్ణయించినట్టు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. అదానీ కంపెనీ వాటా అమ్మకం తర్వాత విల్మార్ ఇంటర్నేషాల్ ఏడబ్ల్యూ అగ్రి బిజినెస్‌లో 63.94 శాతం వాటాను సొంతం చేసుకోనుంది. కాగా, 1999లో సింగపూర్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే విల్మార్ ఇంటర్నేషనల్‌తో కలిసి అదానీ గ్రూప్ ఎఫ్ఎంసీజీ రంగంలో 'అదానీ విల్మార్' జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసింది. ఇరు సంస్థలకు 43.97 శాతం మేర వాటాల కింద ఒప్పందం జరిగింది. ఈ జాయింట్ వెంచర్‌కు దేశీయంగా 'ఫార్చ్యూన్ ' బ్రాండ్ పేరుతో వంటనూనె విభాగంలో గణనీయమైన వాటా ఉంది. 22 కంటే ఎక్కువ తయారీ ప్లాంట్లు, పంపిణీ నెట్‌వర్క్‌తో, కంపెనీ దేశంలో 16 లక్షలకు పైగా రిటైల్ అవుట్‌లెట్‌లకు నిర్వహిస్తోంది. ఎఫ్ఎంసీజీ నుంచి బయటకొచ్చి ప్రధాన విభాగమైన ఇన్‌ఫ్రా రంగంపై దృష్టి సారించాలని అదానీ గ్రూప్ నిర్ణయించుకుంది.




## కొత్త టెక్నాలజీతో

# ఫ్యాన్‌లు ఆవిష్కరణ

**ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ సంస్థ బీఎల్‌డీసీ టెక్నాలజీతో నడిచే వీ-గార్డ్ కొత్త ఎయిర్ విజ్ సిరీస్ సీలింగ్ ఫ్యాన్లను ఆవిష్కరించినట్లు తెలిపింది. వీటిలో స్మార్ట్ ఫీచర్లు అందుబాటులో ఉన్నాయని కంపెనీ తెలిపింది. హైస్పీడ్ ఎయిర్ ఫ్లోతో కేవలం 35 వాట్ల విద్యుత్ వినియోగంతో ఇవి పనిచేస్తాయని చెప్పింది. 4/8 గంటల ఆటో-ఆఫ్ టైమర్‌తో రిమోట్ ఆపరేట్ సదుపాయం ఉందని పేర్కొంది.**

ఎయిర్ విజ్ సిరీస్‌లో భాగంగా విభిన్న వేరియంట్లను పరిచయం చేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఎయిర్‌విజ్ లైట్, ఎయిర్‌విజ్ ప్రైమ్, ఎయిర్‌విజ్ ప్లస్, ఎయిర్‌విజ్ ఎన్‌లను ఆవిష్కరించింది. వేరియంట్‌ను అనుసరించి ప్రత్యేక ఫీచర్లు ఉన్నట్లు చెప్పింది. వీటిని వీగార్డ్స్ రూర్కీ ఫెసిలిటీలో రూపొందిస్తున్నట్లు పేర్కొంది.

ఈ సందర్భంగా వీగార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిథున్ చిట్టిలపల్లి మాట్లాడుతూ..'ఎయిర్ విజ్ బీఎల్‌డీసీ(బ్రష్ లెస్ డైరెక్ట్ కరెంట్ ఏసీ మోటార్లను ఉపయోగించే సంప్రదాయ ఫ్యాన్‌ల మాదిరిగా కాకుండా, బీఎల్‌డీసీ ఫ్యాన్‌లు ఎలక్ట్రానిక్ సర్క్యూట్ ద్వారా నియంత్రించబడే శాశ్వత మాగ్నెట్ మోటార్‌ను ఉపయోగిస్తాయి) ఫ్యాన్‌ను ఆవిష్కరించడం సంస్థ ప్రయాణంలో కీలక మైలురాయిని సూచిస్తుంది. వృద్ధి, ఇన్నోవేషన్‌పరంగా ఫ్యాన్ కేటగిరీ మా వ్యాపారానికి చాలా ముఖ్యం. మారుతున్న జీవన శైలికి అనుగుణంగా బీఎల్‌డీసీ సాంకేతికత చాలా అవసరం' అన్నారు.




## యాక్సిస్ బ్యాంక్ లాభం డౌన్

# క్యూ1లో రూ. 5,806 కోట్లు

**న్యూఢిల్లీ:** ప్రయివేట్ రంగ దిగ్గజం యాక్సిస్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) తొలి త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు సాధించింది. ఏప్రిల్ -జూన్(క్యూ1)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 3 శాతం నీరసించి రూ. 6,244 కోట్లకు పరిమితమైంది. స్టాండెలోన్ నికర లాభం సైతం 4 శాతం క్షీణించి రూ. 5,806 కోట్లకు పరిమితమైంది.


మొండి బకాయిలు, లోన్ అప్‌గ్రేడ్ విధానాలలో మార్పులు మొత్తం ఫలితాలపై ప్రభావం చూపినట్లు బ్యాంక్ పేర్కొంది. గతేడాది(2024-25) ఇదే కాలంలో రూ. 6,034 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం రూ. 35,844 కోట్ల నుంచి రూ. 38,322 కోట్లకు బలపడింది. వడ్డీ ఆదాయం రూ. 30,061 కోట్ల నుంచి రూ. 31,064 కోట్లకు పుంజుకుంది. నికర వడ్డీ ఆదాయం 1 శాతం నామమాత్ర వృద్ధితో రూ. 13,560 కోట్లను తాకింది. నికర వడ్డీ మార్జిన్లు 4.05 శాతం నుంచి 3.8 శాతానికి నీరసించాయి.

**ఎన్‌పీఏలు పెరిగాయ్..**
క్యూ1లో యాక్సిస్ బ్యాంక్ నిర్వహణ లాభం రూ. 10,106 కోట్ల నుంచి రూ. 11,515 కోట్లకు ఎగసింది. స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 1.28 శాతం నుంచి 1.57 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.34 శాతం నుంచి 0.45 శాతానికి పెరిగాయి. ప్రొవిజన్లు, కంటింజెన్సీలు రూ. 2,039 కోట్ల నుంచి రూ. 3,948 కోట్లకు భారీగా ఎగశాయి. స్థూల స్లిప్పేజీలు రూ. 4,805 కోట్ల నుంచి రూ. 8,200 కోట్లకు భారీగా పెరిగాయి. అయితే టెక్నికల్ ప్రభావాన్ని సర్దుబాటు చేస్తే రూ. 5,491 కోట్లుగా నమోదైనట్లు బ్యాంక్ ఎండీ, సీఈవో అమితాబ్ చౌదరీ పేర్కొన్నారు. కనీస మూలధన నిష్పత్తి 17.07 శాతం నుంచి 16.85 శాతానికి నీరసించింది.

## ఆ ఐఫోన్లపై అమెరికాలో నిషేధం

# క్లారిటీ ఇచ్చిన యాపిల్

**చైనాకు చెందిన బో డిస్‌ప్లే వాడుతున్న ఐఫోన్లపై అమెరికా నిషేధం విధించనున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది. ఇటీవల అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ ప్రాథమిక రూలింగ్‌తో ఈ ప్రచారానికి మరింత బలం పుంజుకొంది. దీంతో చివరికి ఐఫోన్ తయారీదారు యాపిల్ స్వయంగా ఈ అంశంపై క్లారిటీ ఇవ్వాల్సి వచ్చింది.**



చైనాకు చెందిన డిస్‌ప్లే తయారీ సంస్థ బో 2021 నుంచి ఐఫోన్‌కు ఓఎల్ఈడీ ప్యానెల్స్‌ను సరఫరా చేస్తోంది. ఈ సంస్థ డిస్‌ప్లే తయారీలో తమ వాణిజ్య రహస్యాలను వినియోగిస్తోందని దక్షిణ కొరియా దిగ్గజం శామ్‌సంగ్ ఆరోపించింది. ఈ విషయాన్ని అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ (ఐటీసీ) ముందు ఉంచింది. ఈసందర్భంగా ఐటీసీ, శామ్‌సంగ్ వాదనకు మద్దతు ఇచ్చింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న టెక్నాలజీని వాడకుండా బో సంస్థపై ఆదేశాలు జారీ చేసింది. శామ్‌సంగ్ రహస్య టెక్నాలజీని అక్రమంగా వినియోగించి తయారుచేసిన ఓఎల్ఈడీ స్క్రీన్‌లను బో, దాని అనుబంధ సంస్థలు వాణిజ్య నిబంధనలకు విరుద్ధంగా అమెరికాలో విక్రయించాలని చూశాయని పేర్కొంది. ఈనేపథ్యంలో ఈ ప్యానెల్స్‌ను అమెరికాకు షిప్పింగ్ చేయకుండా నిషేధం విధించింది. దీంతోపాటు.. ఇప్పటికే ఉండిపోయిన స్టాక్‌ను కూడా విక్రయించకూడదని తేల్చిచెప్పింది.

**యాపిల్‌కు ఎల్‌జీ, శామ్‌సంగ్‌తో పాటు బో కూడా ప్యానెల్స్‌ను సరఫరా చేస్తోంది. వీటిని ఐఫోన్ 15, 16లో వాడుతున్నారు. 17లో కూడా వినియోగించే అవకాశం ఉంది. దీంతో వీటిని వాడిన ఫోన్లపై నిషేధం ఉంటుందనే ప్రచారం జరిగింది. దీనిపై యాపిల్ స్పందించింది. "ఈ కేసులో యాపిల్ భాగం కాదు. మా ఉత్పత్తులపై ఈ తీర్పు ప్రభావం ఏమీ ఉండదు" అని 9టూ5మ్యాక్‌కు యాపిల్ కంపెనీ వెల్లడించింది.**

ఇప్పటివరకు ఐటీసీ ఈ కేసులో ఇచ్చింది ప్రాథమిక తీర్పు మాత్రమే. దీనికి సంబంధించి పూర్తి జడ్జిమెంట్ ఈ ఏడాది చివర్లో ఉండొచ్చు. ఇది వెలువడిన తర్వాత అమెరికా అధ్యక్షుడు 60 రోజుల్లోపు ఆ తీర్పును ఆమోదించవచ్చు.. లేదా తిరస్కరించొచ్చు. బో నుంచి ఎల్‌టీఓపీ ఓఎల్ఈడీ ప్యానెల్స్‌ను చైనా వెర్షన్ ఐఫోన్ కోసం సరఫరా చేయాలని యాపిల్ కోరింది. వాస్తవానికి ఇవి ప్రపంచవ్యాప్తంగా యాపిల్ విక్రయించే ఐఫోన్ల డిస్‌ప్లే నాణ్యతతో సరితూగకపోవడం గమనార్హం.

## మారుతి సుజుకి కీలక నిర్ణయం..

# ఆ కార్ల ధరలు పెంపు

**భారతదేశంలో ప్రయాణికుల భద్రతపై దృష్టి పెట్టుతూ మారుతి సుజుకి కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఎర్టిగా , బాలెనో మోడళ్లలో అన్ని వేరియంట్లకు ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను స్టాండర్డ్ ఫీచర్‌గా అందించనున్నట్లు కంపెనీ అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయం వల్ల ఈ రెండు కార్ల ఎక్స్-షోరూమ్ ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. ఎర్టిగా ధర సగటున 1.4 శాతం పెరగనున్నదీ కాగా, బాలెనో ధర 0.5 శాతం పెరగనుంది. కొత్త ధరలు బుధవారం నుంచే అమల్లోకి వచ్చాయి. మరింత భద్రత కోసం తీసుకున్న ఈ చర్య వినియోగదారులకు భరోసానిచ్చే అంశం అని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.**




మారుతి సుజుకి ఈ సంవత్సరం చివరికల్లా తమ అన్ని ప్యాసింజర్ వాహనాలలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను తప్పనిసరి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం కంపెనీ 10 మోడళ్లలో ఈ భద్రతా సౌకర్యాన్ని ఇప్పటికే అందిస్తోంది. వీటిలో ఆల్టో కే10, సెలెరియో, వాగన్‌ఆర్, ఈకో, స్విఫ్ట్, డిజైర్, బ్రెజా వంటి జనప్రియ మోడళ్లు ఉన్నాయి. ఈ మార్పులతో మారుతి తన మోడళ్లను మరింత సురక్షితంగా మార్చడం ద్వారా వినియోగదారుల నమ్మకాన్ని పెంచాలని చూస్తోంది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం కూడా కార్లలో భద్రతా ప్రమాణాలను మరింత కఠినంగా అమలు చేస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుంటే, మారుతి నిర్ణయం సరైన దిశగా అడుగుగా చెప్పొచ్చు.

వాహన భద్రతపై ప్రజల్లో అవగాహన పెరుగుతున్న తరుణంలో, మారుతి తీసుకున్న ఈ చర్య వినియోగదారుల విశ్వాసాన్ని మరింత బలపరుస్తుందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా కుటుంబంతో ప్రయాణించే మధ్యతరగతి వినియోగదారులకు ఇది ఒక శుభవార్తే. శ్రేణి వారీగా తీసుకుంటే, ఎయిర్‌బ్యాగ్‌లు ప్రమాదం సంభవించిన సమయంలో ప్రాణ రక్షణకు కీలకంగా నిలుస్తాయి. భవిష్యత్తులో మరిన్ని కంపెనీలు ఇదే దిశగా అడుగులు వేస్తే, భారతీయ రోడ్లపై ప్రయాణం మరింత సురక్షితంగా మారే అవకాశం ఉంది. భద్రతా ప్రమాణాలపై మారుతి చూపిస్తున్న ఈ నిబద్ధత పరిశ్రమలో కొత్త ప్రేరణగా నిలవనుంది.



## నష్టాల్లో ముగిసిన

# స్టాక్ మార్కెట్లు

**దేశీయంగా జూన్ త్రైమాసిక రాబడులు మందకొడిగా ప్రారంభం కావడం, ప్రపంచవ్యాప్తంగా భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో భారత ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు గురువారం నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 375.24 పాయింట్లు లేదా 0.45 శాతం క్షీణించి 82,259.24 వద్ద ముగియగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 100.6 పాయింట్లు లేదా 0.4 శాతం క్షీణించి 25,111.45 వద్ద స్థిరపడింది.**

విస్తృత మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.27 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.18 శాతం నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ ఐటీ 1.39 శాతం నష్టంతో అగ్రస్థానంలో నిలిచింది. అదే సమయంలో ఎల్టీఐ, టెక్ మహీంద్రా, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, ఇన్ఫోసిస్, విప్రో, ఎంఫాసిస్, కోఫోర్జ్, హెచ్సీఎల్ టెక్ 1 శాతానికి పైగా నష్టపోయాయి. నిఫ్టీ బ్యాంక్, ఆటో, ఫైనాన్షియల్ సర్వీసెస్, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్ అన్నీ రెడ్‌లోనే ముగిశాయి. నిఫ్టీ రియల్టీ 1.24 శాతం లాభపడగా, మెటల్, కన్జ్యూమర్ డ్యూరబుల్, ఎఫ్ఎంసీజీ, ఎనర్జీ, ఫార్మా షేర్లు లాభపడ్డాయి.

సెన్సెక్స్ లోని 30 షేర్లలో 22 షేర్లు నష్టాలలో ముగిశాయి. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్సీఎల్ టెక్, ఎల్అండ్టీ, టీసీఎస్ షేర్లు 2.8 శాతం వరకు నష్టపోయాయి. అదేసమయంలో టాటా స్టీల్, ట్రెంట్, టైటాన్, టాటా మోటార్స్, అల్ట్రాటెక్, సన్ ఫార్మా షేర్లు లాభాల్లో ముగిశాయి. మార్కెట్ ఒడిదుడుకులను అంచనా వేసే ఇండియా వీఐఎక్స్ స్వల్పంగా పెరిగి 0.02 శాతం పెరిగి 11.24 పాయింట్ల వద్ద స్థిరపడింది.



# హీరోయిన్ ఓరియంటెడ్
## అంటే ఎవరూ ముందుకురారు: అనుపమ

**అనుపమ పరమేశ్వరన్ కీలక పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన చిత్రం 'పరదా' . భిన్నమైన సోషియో డ్రామా కథాంశంతో రూపొందింది. ఆగస్టు 22న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు టీమ్ అధికారికంగా ప్రకటించింది. తాజాగా ఈ సినిమా నుంచి థీమ్ ఆఫ్ పరదా 'యత్ర నార్యస్తు పూజ్యంతే..' అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈవెంట్‌కు నిర్మాత సురేశ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.**

''ఒక మంచి విడుదల తేదీ దొరకడానికి ఆరు నెలలు పట్టింది. అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాత అదేరోజు పెద్ద సినిమా రిలీజ్ అయ్యేది. థియేటర్లు దొరకలేదు. అందుకే ఇంత సమయం పట్టింది. నిజం చెప్పాలంటే.. ఒక అమ్మాయి ప్రధాన పాత్రలో నటించిన సినిమా వస్తుందంటే.. ఎవరూ ముందుకురారు. ఇది చిన్న సినిమా అని అందరూ చెబుతున్నారు.. కానీ ఇది చాలా మంచి సినిమా. ఎన్నో కమర్షియల్ మూమెంట్స్ ఉంటాయి. 'పరదా'ను థియేటర్‌లలో చూడాలని కోరుకుంటున్నాను. ఇప్పటివరకూ మీ సపోర్ట్‌కు ధన్యవాదాలు. ఇకపై కూడా ఇలానే ఆదరిస్తారని ఆశిస్తున్నాను'' అని అనుపమ అన్నారు.

**ఈ సినిమాలో సవాలుగా అనిపించిన విషయం ఏంటి?**

**అనుపమ:** పరదా వేసుకుని నటించడం. స్క్రిప్ట్ నచ్చడంతో ఎంత కష్టమైనా ఇష్టంగా చేశా.

**ఈ సినిమా తీయడానికి స్ఫూర్తి ఏంటి?**


**దర్శకుడు ప్రవీణ్:** ఇది కొత్త కంటెంట్. ఇప్పటి వరకూ ఇలాంటి సినిమా రాలేదు. సమాజంలో మనకు ఎదురయ్యే సమస్యను దీనిలో చూపాం.

**ఇలాంటి పాత్రలను ఎంచుకోవడానికి కారణం ఏంటి?**

**అనుపమ:** నాకు ఇప్పుడిప్పుడే మంచి పాత్రలు వస్తున్నాయి. ఇలాంటి పాత్రలు రావడానికి 10 ఏళ్లు కష్టపడ్డాను. నాకున్న ప్రతిభను చూపించడానికి అవకాశం రావాలి కదా. ఆ అవకాశం ఇప్పుడు వచ్చింది. అందుకే వెంటనే ఓకే చెప్పాను.

**'పరదా' నుంచి ఏం నేర్చుకున్నారు?**

**అనుపమ:** ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమా విడుదలయ్యాక అందరూ దీని గురించి చర్చించుకుంటారు. ఇక మన విద్యా వ్యవస్థలో కూడా మార్పులు రావాలి. అలాగే అమ్మాయిలకు స్వీయరక్షణపై ప్రతి స్కూల్లో క్లాసెస్ నిర్వహించాలి.



# గౌర్నాయుడుగా శివ రాజ్‌కుమార్.. 'పెద్ది' లుక్ రిలీజ్

హైదరాబాద్: రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తోన్న చిత్రం 'పెద్ది' . ఈ సినిమాలో కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తోన్న విషయం తెలిసిందే. శనివారం శివన్న పుట్టినరోజును పురస్కరించుకొని చిత్రబృందం స్పెషల్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఇందులో ఆయన లుక్‌ను రివీల్ చేసింది. గౌర్నాయుడు పాత్రలో ఆయన కనిపించనున్నారని చెప్పింది. లుక్‌ని బట్టి చూస్తే గ్రామపెద్ద తరహా పాత్రలో ఆయన కనిపించనున్నారనిపిస్తుంది. "హ్యాపీ బర్త్‌డే డియర్ శివన్న. మీలాంటి లెజండరీ, సానుకూల దృక్పథం కలిగిన గొప్ప వ్యక్తితో కలిసి వర్క్ చేస్తున్నందుకు సంతోషంగా ఉన్నా. సెట్‌లో మీరు ఉన్నారంటే ఎంతో స్ఫూర్తినిస్తుంది. మీరు ఎల్లప్పుడూ సంతోషంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నా" అని బుచ్చిబాబు పోస్ట్ పెట్టారు. రామ్‌చరణ్ 16వ చిత్రంగా ఇది సిద్ధమవుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. గ్రామీణ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందుతున్నట్లు సమాచారం. కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఫిక్షనల్ కథతో ఈ సినిమా తెరకెక్కిస్తున్నట్టు బుచ్చిబాబు ఓ సందర్భంలో చెప్పారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా దీనిని నిర్మిస్తున్నాయి. క్రికెట్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా ఉండనుంది. శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వచ్చే ఏడాది మార్చి 27న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సినిమాలో భాగం కావడంపై శివన్న ఇటీవల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇందులో తన రోల్‌కు ఎంతో ప్రాధాన్యం ఉంటుందన్నారు. తన పాత్ర పవర్‌ఫుల్‌గా ఉంటుందని చెప్పారు.

# నేను మీకు మాటిస్తున్నా.. మీరంతా డ్యాన్స్ చేస్తారు..

## 'కూలీ' మూవీపై హైప్ పెంచిన పూజా హెగ్డే (పోస్ట్)

కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కూలీ'. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, శ్రుతి హాసన్, సత్యరాజ్, అమీర్ ఖాన్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. పూజా హెగ్డే ఐటెం సాంగ్‌లో కనిపించబోతుంది. ఇక ఇటీవల విడుదలైన ఈ సాంగ్ సూపర్ రెస్పాన్స్‌ను దక్కించుకుంది. అత్యధిక వ్యూస్‌ను రాబడుతూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈనేపథ్యంలో.. తాజాగా, పూజా హెగ్డే ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఎమోషనల్ పోస్ట్ షేర్ చేసింది. "కూలీ మోనికా పాటపై మీరు చూపిస్తోన్న ప్రేమాభిమానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా కెరీర్‌లో ఎంతగానో శ్రమించిన పాట ఇది. విపరీతమైన వేడి, ఎండ, దుమ్ము అని పట్టించుకోకుండా షూట్ చేశాం.కాలు బెణికిన తర్వాత నేను చేసిన ఫస్ట్ సాంగ్ అయినప్పటికీ నా బాధను స్క్రీన్‌పై కనిపించకుండా కేవలం గ్లామరస్‌గానే ప్రేక్షకులను అలరించేందుకు కష్టపడ్డాను. మోనికా పాట కోసం నా బెస్ట్ ఇచ్చాను. థియేటర్స్‌లో చూపినప్పుడు ఇది తప్పకుండా అద్భుతంగా ఉంటుంది. నేను మీకు మాటిస్తున్నా, మీరంతా డ్యాన్స్ చేస్తారు. ఈ టాస్క్‌లో నాకు సపోర్ట్‌గా నిలిచిన డ్యాన్సర్లకు థాంక్యూ చెబుతున్నాను. అయితే ఇంకో ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ పాట షూటింగ్ మహాశివరాత్రి నాడు చేశాం. ఆ రోజు నేను ఉపవాసం ఉండి షూట్‌లో పాల్గొన్నాను. నా టీమ్ నాకు సపోర్ట్ చేయడం వల్ల ఈ పాట ఇంత అద్భుతంగా వచ్చింది'' అని రాసుకొచ్చింది. అలాగే షూటింగ్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలను షేర్ చేసింది. ఇక వాటిని చూసిన నెటిజన్లు ఫైర్ ఎమోజీలు షేర్ చేస్తున్నారు.



# కీలక మెసేజ్‌తో వచ్చిన 'సార్.. మేడమ్' మూవీ ట్రైలర్..

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి తెలుగు, తమిళ భాషల్లో వరుస సినిమాల్లో నటిస్తున్నారు. తెలుగులో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఓ భారీ ప్రాజెక్ట్ చేయబోతున్నారు. ఈ చిత్రంతో పాటు విజయ్ సేతుపతి, పాండిరాజ్ దర్శకత్వంలో 'తలైవాన్.. తలైవి' మూవీ చేస్తున్నారు. ఇక ఇందులో నిత్యామీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. రగ్డ్ వల్ స్టోరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి, త్యాగరాజన్ బ్యానర్‌స్‌పై నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్, గ్లింప్స్ అన్ని ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ మూవీ తెలుగులో 'సార్.. మేడమ్' పేరుతో రాబోతుంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న 'తలైవాన్.. తలైవి' చిత్రం జులై 25న థియేటర్స్‌లోకి రాబోతుంది.

దీంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన చిత్రబృందం వరుస అప్డేట్స్ ఇస్తూ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచుతున్నారు. తాజాగా, చిత్రబృందం ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో భార్యాభర్తలుగా నటించిన విజయ్ సేతుపతి, నిత్యామీనన్ ఓ హోటల్ నడిపిస్తూ జీవనం కొనసాగిస్తుంటారు. వీరికి ఓ కూతురు కూడా ఉంటుంది. అంతా బాగానే ఉందనుకునే సమయంలో వీరిద్దరి మధ్య విపరీతంగా గొడవలు వస్తాయి. ప్రతి విషయంలోనూ చిరుబురులాడుకుంటారు. ఈక్రమంలోనే మూడు నెలల పాటు దూరంగా ఉంటారు. కొద్ది రోజులకు కలుసుకున్న ఈ జంట మళ్లీ గొడవ పడతారు. భార్య భర్తలు ఎంత కొట్టుకున్నా.. తిట్టుకున్నా విడాకులు తీసుకోవద్దనే కాన్సెప్ట్‌తో వచ్చిన 'సార్.. మేడమ్' ట్రైలర్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఇక ఇది చూసిన నెటిజన్లు సూపర్ ఉందని కామెంట్లు చేస్తున్నారు. గత కొద్ది కాలంగా సినీ సెలబ్రిటీలతో పాటు సాధారణ జనాలు చిన్న చిన్న కారణాలతో విడాకులు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఈ ట్రైలర్ రిలీజ్ చేసి అందరిని ఫిదా అయ్యేలా చేశారు.



# నా యోని.. నా బేబి.. పచ్చిగా పోస్ట్ పెట్టిన హీరోయిన్..

హీరోయిన్ రిచా చడ్డా నెటిజన్ల కామెంట్స్‌కు ధీటైన ఆన్సర్ ఇస్తుంది. ఇంతకు ముందు చాలా సార్లు ఈ విషయం ప్రూవ్ అయింది కూడా. అయితే తాజాగా మరోసారి హేటర్స్‌కు గట్టిగానే ఇచ్చిపడేసింది. తన కూతురు జునెయిరా మొదటి పుట్టినరోజు సందర్భంగా పోస్టు పెట్టిన రిచా.. నేచురల్ బర్త్ అనే పదానికి బదులు వెజీనాల్ బర్త్ అని ఉపయోగించినందుకు విమర్శలు ఎదుర్కొంది. దీనిపై స్పందించిన ఆమె.. 'నా వేజీ, నా యోని, నా బిడ్డ' అంటూ రిప్లయ్ ఇచ్చింది. పక్కవారిలో ఇలాంటి తప్పులు వెతకడం మానుకోవాలి.. అసలు ఆ పదంలో వాడడం తప్పు లేదని చెప్పింది. ప్రతి స్త్రీ జనన ప్రయాణం... సహజ జననం, సిజేరియన్ లేదా ఇతర మార్గాలైనా.. విలువైనదని రిచా గుర్తు చేసింది. స్త్రీని ఆమె మాతృత్వ ఎంపికలు, అనుభవాల గురించి అవమానించకూడదని సూచించింది.



## విరాట్ మనసు మార్చుకుంటాడా?
# మళ్లీ ఎర్ర బంతితో ఆడతాడా?

**భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కొన్ని రోజుల క్రితం టెస్టులకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ పర్యటనలో అత్యంత కీలకమవుతాడని భావించిన తరుణంలో కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంతో ఫ్యాన్స్, క్రికెట్ ప్రేమికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. 36 ఏళ్ల వయసులోనూ ఫిట్‌గా ఉన్న కోహ్లీ ఎందుకు రిటైర్ అయ్యాడంటే ఇప్పటికీ సరైన సమాధానం దొరకట్లేదు. ఇదిలా ఉండగా.. కోహ్లీ తిరిగి వస్తే బాగుండు అనే మాటలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. మరి కోహ్లీ వస్తాడా? తిరిగి టెస్టు క్రికెట్‌కు తనదైన పూర్వపు ఆకర్షణ తీసుకొస్తాడా?**



ఇంగ్లాండ్‌లో యువ భారత్ ఘోరంగా ఓడితే కెప్టెన్, సెలక్టర్లు అడిగితే అభిమానుల మద్దతుతో కోహ్లీ పునరాగమనం చేస్తాడని అనుకుంటున్నానని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ అప్పట్లో పేర్కొన్నాడు. ఇప్పుడు టీమ్ ఇండియా పరిస్థితి చూస్తుంటే.. అలాంటి పరిస్థితి వచ్చేలా లేదు. ఎందుకంటే మన కుర్రాళ్లు బాగానే ఆడుతున్నారు. అయితే ఎక్కడో సీనియర్ల మార్గదర్శకత్వం అవసరం అని అనిపిస్తోంది. కీలక సమయంలో సీనియర్లు చెప్పే మాటలు కుర్రాళ్లకు ఊతమిస్తాయి. ఇప్పటి 'టీమ్ ఇండియాలో ఆ పరిస్థితి తిరిగి రావాలంటే కోహ్లీ తిరిగి రావాలి' అనే వాదన మొన్నటి లార్డ్స్ టెస్ట్ ఓటమి తర్వాత మొదలైంది.

**ఇదే సమయంలో టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ ప్రస్తావన కూడా వస్తోంది. 38 ఏళ్ల వయసులో జకోవిచ్ తన ఆటను కొనసాగిస్తూ గట్టి పోటీ ఇస్తుంటే.. 36 ఏళ్ల కోహ్లీ ఫిట్‌గా ఉన్నా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించడం ఏంటని ఓ డిస్కషన్ మొదలైంది. తన కంటే రెండేళ్ల పెద్దవాడైన జకోవిచ్ కోర్టులో ఆడుతుంటే కోహ్లీ గ్యాలరీ కూర్చొని చూడటం అతని ఫ్యాన్స్‌కి కూడా రుచించలేదు. వాళ్ల ధర్మాగ్రహం మీమ్స్ రూపంలో సోషల్ మీడియాలో వెల్లువలా కనిపించింది. కోహ్లీ మాటల్లోనే చెప్పాలంటే.. క్రికెట్ కంటే టెన్నిస్‌లో ఒత్తిడి ఎక్కువ. మరి అంత ఒత్తిడి ఉన్న చోట జకోవిచ్ ఆడగా.. కోహ్లీ ఎందుకు ఆడకూడదు అనే వాదనలూ వినిపించాయి.**

ఇటు ఆట, అటు మాటలో కోహ్లీ ఫ్లేవర్ టీమ్ ఇండియాకు కలసి వచ్చే అంశమే. శుభ్‌మన్ గిల్ అండ్ కో. లార్డ్స్ టెస్ట్‌లో కాస్త చూపించినా ఆ వాడి సరిపోదు అని ఆఖరి రోజు ఇంగ్లాండ్ స్లెడ్జింగ్ చూస్తే అనిపించింది. ఇక ఆఖరి రోజు ఒత్తిడిని ఎదుర్కొని నిలబడటంలో మన బ్యాటర్లు చిత్తయ్యారు. కోహ్లీ లాంటి సీనియర్ ఉంటే ఆ రోజు ఫలితం మరోలా ఉండేదనే చర్చలూ నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'రిటైర్మెంట్‌పై

ఇలా ఏ కోణంలో చూసినా టీమ్ ఇండియాలోకి కోహ్లీ రావాల్సిన అవసరం, అనుకూల పరిస్థితులు బాగానే కనిపిస్తున్నాయి. ఎప్పుడో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ తన ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్ కోసం 43 ఏళ్ల వయసులోనూ ఆడుతున్నాడు. మరి 36 ఏళ్ల కోహ్లీ టీమ్ ఇండియా కోసం టెస్టుల్లో అలా ముందుకొస్తే బాగుంటుంది. అయితే ఇక్కడ జరగాల్సిందల్లా కోహ్లీ తన మనసు మార్చుకోవడమే. ఆ పని చేస్తాడా? ప్రిన్స్ (గిల్)తో కలసి కింగ్‌లా జట్టుతో ముందుకు కదులుతాడా?

వెనక్కి తగ్గడంలో తప్పు లేదు. ఈ సిరీస్‌లో కాకపోయినా తదుపరి సిరీస్‌లోనైనా కోహ్లీ తిరిగి రావాలి. అతని పునరాగమనం టీమ్‌ఇండియాకు పెద్ద బూస్ట్‌ను ఇస్తుంది' అని మాజీ క్రికెటర్ మదన్ లాల్ లాంటి సీనియర్ మాజీలు అంటున్నారు. ఇక కోహ్లీ, రోహిత్ లేని లోటు ఇంగ్లాండ్ టూర్‌లో కనిపిస్తోందని, కానీ అది వారి వ్యక్తిగత నిర్ణయమని బీసీసీఐ అధ్యక్షుడు రాజీవ్ శుక్లా కూడా అన్నారు.

ఫైనల్‌గా ఓ మాట.. ఒలింపిక్స్ కోసం అవసరమైతే టీ20 రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుంటా అన్న కోహ్లీ.. దేశం కోసం టెస్టుల్లోకి వస్తానంటే కాదనేదెవరు? ఆనందించనిది ఎవరు?

---



## సానియా మీర్జాకు సెకండ్ మ్యారేజ్..
# వరుడు టాలీవుడ్ హీరోనే..?

టెన్నిస్ క్వీన్ సానియా మీర్జా రెండో పెళ్లి వార్తలు ఊపందుకున్నాయి. పాకిస్తాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్‌ను పెళ్లి చేసుకున్న ఆమె.. కొడుకు పుట్టిన తర్వాత అతనితో విడిపోయింది. ప్రస్తుతం ఒంటరిగానే కొడుకును పెంచుతుంది. అప్పుడప్పుడు కొడుకుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ మురిసిపోతుంది. అయితే ఈ భామ.. మరోసారి పెళ్లి పీటలు ఎక్కబోతుందనే ప్రచారం జరుగుతోంది. ప్రముఖ టాలీవుడ్ హీరోతో సెకండ్ మ్యారేజ్ జరగబోతుందని.. త్వరలో అఫిషియల్ అనౌన్స్‌మెంట్ ఉంటుందని తెలుస్తోంది.

కాగా టాలీవుడ్ హీరో, సానియా ఓ కాఫీ షాపునకు డేటింగ్‌కు వెళ్లారనే టాక్ కూడా ఉంది. ఆ తర్వాతే పెళ్లి అనే రూమర్స్ మొదలయ్యాయి. ఇందులో ఎంత నిజముందో తెలియదు కానీ నిప్పు లేనిదే పొగరాదు కదా అనేవారు లేకపోలేదు. మొత్తానికి సానియా ఓ ఇంటిది అయితే అందుకు మించిన ఆనందం ఏముంటుంది చెప్పండి అభిమానులకు. సో.. ఆల్ ది బెస్ట్ చెప్పేస్తున్నారు.




# ప్రజ్ఞానంద చేతిలో ఓడిపోయిన
## ప్రపంచ చెస్ చాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్

ప్రపంచ నంబర్ వన్ చెస్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సెన్ ను భారతీయ గ్రాండ్‌మాస్టర్ రమేష్‌బాబు ప్రజ్ఞానానంద ఓడించాడు. లాస్ వేగాస్‌లో జరిగిన ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్ స్లామ్, లాస్ వేగాస్, USA. ఈ టోర్నమెంట్ ఫిషర్ రాండమ్ చెస్ (చెస్ 960) ఫార్మాట్‌లో జరిగింది. గ్రూప్ స్టేజ్‌లోని నాల్గవ రౌండ్‌లో ప్రజ్ఞానంద మొత్తం 39 మూవ్స్‌తో మాగ్నస్ కార్ల్‌సెన్‌ను ఓడించారు. ఈ మ్యాచ్ 10 నిమిషాల పాటు సాగింది.ప్రజ్ఞానంద 93.9% ఖచ్చితత్వంతో ఆడగా, కార్ల్‌సెన్ 84.9% ఖచ్చితత్వంతో ఆడారు. ఇది ఈ మ్యాచ్‌లో కార్ల్‌సెన్‌కు ఎదురైన ఇబ్బందులను సూచించింది. ఈ విజయంతో ప్రజ్ఞానంద వైట్ గ్రూప్‌లో 3.5 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచారు. అలాగే ఐదవ రౌండ్‌లో ఉజ్బెకిస్తాన్ ఆటగాడు జవోఖిర్ సిందరోవ్‌తో డ్రా, ఆరవ రౌండ్‌లో అర్మేనియన్ గ్రాండ్‌మాస్టర్ లెవాన్ అరోనియన్‌తో ఓటమి తర్వాత, ప్రజ్ఞానంద 4 పాయింట్లతో గ్రూప్‌లో జాయింట్ లీడర్‌గా నిలిచారు. ఈ విజయం కార్ల్‌సెన్‌ను గ్రూప్ స్టేజ్ నుండి ఎలిమినేట్ చేయడంలో కీలక పాత్ర పోషించింది.

## పాకిస్తాన్‌తో టీ20 సిరీస్..
# బంగ్లాదేశ్ జట్టు ప్రకటన

**శ్రీలంకతో టీ20 సిరీస్‌ను సొంతం చేసుకున్న బంగ్లాదేశ్ పురుషుల జట్టు ఇప్పుడు మరో కీలక పోరుకు సిద్ధమైంది. స్వదేశంలో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో పాకిస్తాన్‌తో బంగ్లాదేశ్ తలపడనుంది. ఈ క్రమంలో పాక్‌తో టీ20 సిరీస్‌కు 16 మంది సభ్యులతో కూడిన జట్టును బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు గురువారం ప్రకటించింది. ఈ జట్టుకు లిట్టన్ దాస్ నాయకత్వం వహించనున్నాడు.**

శ్రీలంకతో తలపడిన జట్టునే ఈ సిరీస్‌కూ బంగ్లా సెలక్టర్లు ఎంపిక చేశారు. ఎటువంటి మార్పులు చేయలేదు. టాప్ ఆర్డర్ బ్యాటర్లగా తంజిద్ హసన్, పర్వేజ్ హొస్సేన్, లిట్టన్ దాస్ కొనసాగనుండగా.. మహ్మద్ నైమ్ రిజర్వ్ ఓపెనర్‌గా తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అదేవిధంగా మిడిలార్డర్‌లో తోహిద్ హృదయ్, షమీమ్ హొస్సేన్, జాకర్ అలీ వంటి విధ్వంసకర ఆటగాళ్లు ఉన్నారు. ఆల్‌రౌండర్లగా మెహది హసన్ మిరాజ్, మెహది హసన్ షేక్ ఉన్న సీనియర్లకు చోటు దక్కింది. ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్ జూలై 20 నుంచి 24 వరకు జరగనుంది.

మొత్తం మూడు మ్యాచ్‌లు కూడా ఢాకా వేదికగానే జరగనున్నాయి. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఇప్పటికే తమ జట్టును ప్రకటించింది. ఈ సిరీస్‌కు బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్, షాహీన్ షా అఫ్రిది వంటి స్టార్ ప్లేయర్లను పీసీబీ దూరం పెట్టింది.

**పాకిస్తాన్‌తో టీ20 సిరీస్‌కు బంగ్లాదేశ్ జట్టు**
లిట్టన్ కుమార్ దాస్ (కెప్టెన్), తాంజిద్ హసన్ తమీమ్, పర్వేజ్ హుస్సేన్ ఎమోన్, ఎండీ నయీమ్ షేక్, తౌహిద్ హృదయ్, జాకర్ అలీ అనిక్, షమీమ్ హొస్సేన్ పట్వారీ, మెహిదీ హసన్ మిరాజ్, రిషద్ హుస్సేన్, షాక్ మహిదీ హసన్, తసుమ్ అహ్మద్, తసుమ్ అహ్మద్, తసుమ్ అహ్మద్, ఇస్లాం, తంజిమ్ హసన్ సాకిబ్, సైఫుద్దీన్

**బంగ్లాతో టీ20 సిరీస్‌కు పాక్ జట్టు**
సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, అహ్మద్ డానియాల్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హసన్ నవాజ్, హుస్సేన్ తలాత్, ఖుష్దిల్ షా, మహ్మద్ అబ్బాస్ అఫ్రిది, మహ్మద్ హారీస్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, సాహిబ్జాదా సల్మాన్ , మొహమ్మద్ నవాజ్, సైమ్ అయూబ్, సల్మాన్ మీర్జా ,సుఫ్యాన్ మోకిమ్.

---

# భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్

**భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. లాస్ ఏంజిల్ ఒలింపిక్స్-2028లో క్రికెట్ మ్యాచ్‌లు భారత్‌లో చూసే వీలుగా నిర్వహించనున్నారు. 128 ఏళ్ల తర్వాత క్రికెట్ లాస్ ఏంజిల్ ఒలింపిక్స్‌లో పునరాగమనం చేయబోతుంది. 2028 జూలై 12 నుంచి పురుషుల, మహిళల క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమవుతాయని ఒలింపిక్స్ నిర్వాహకులు ఇప్పటికే తెలిపారు. కాలిఫోర్నియాలోని పోమోనాలో కొత్తగా నిర్మించిన ఫెయిర్‌గ్రౌండ్స్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్‌లు జరగనున్నట్టు చెప్పారు. కాలిఫోర్నియా సమయానికి భారత కాలమానానికి 12 గంటల వ్యత్యాసం ఉంటుంది. అయితే, భారత ఫ్యాన్స్‌ను దృష్టిలో పెట్టుకుని క్రికెట్ మ్యాచ్‌ల షెడ్యూల్‌ను రూపొందించనున్నట్టు తెలుస్తోంది.**



ఒలింపిక్స్‌లోకి తిరిగి క్రికెట్‌ను చేర్చే ప్రక్రియతో సంబంధం ఉన్న కిట్ మెక్‌కానెల్.. భారత్‌లో క్రికెట్ మార్కెట్‌ను దృష్టి పెట్టుకుని ప్రారంభ సమయాలను నిర్ణయించినట్టు చెప్పారు. భారత కాలమానం ప్రకారం.. ఉదయం 7 గంటలకు, రాత్రి 9:30 గంటలకు మ్యాచ్‌లు ప్రారంభంకానున్నాయి. ఇంకా క్రికెట్ షెడ్యూల్ ఖరారు కాలేదు. సింగపూర్‌లో జరుగుతున్న ఐసీసీ వార్షిక సర్వసభ్య సమావేశంలో షెడ్యూల్‌ను ఖరారు చేసే చాన్స్ ఉంది. పురుషుల, మహిళల విభాగాల్లో ఆరు జట్ల చొప్పున పాల్గొంటాయి. ఆరు జట్లను మూడు టీమ్‌ల చొప్పున రెండు గ్రూపులుగా విభజిస్తారు. గ్రూపులో ఉన్న ప్రతి జట్టు ఇతర రెండు జట్లతో చెరో మ్యాచ్ ఆడుతుంది. అలాగే, ఇతర గ్రూపులోని రెండు జట్లతోనూ తలపడుతుంది. టాప్2 జట్లు గోల్డ్ మెడల్ మ్యాచ్, 3, 4 స్థానాల్లో నిలిచిన జట్టు బ్రాంజ్ మెడల్ మ్యాచ్ ఆడతాయి. అయితే, జట్ల క్వాలిఫికేషన్ ప్రక్రియపై ఇంకా స్పష్టత రాలేదు.




# వెస్టిండీస్ క్రికెట్ బోర్డు వల్లే ఇదంతా..
### మాజీ క్రికెటర్ బ్రియాన్ లారా అసంతృప్తి

క్రికెట్‌లో ఒకప్పుడు అరివీర భయంకర జట్టుగా ప్రత్యర్థి జట్లను బెంబేలెత్తించిన వెస్టిండీస్ ఇప్పుడు పసికూనలా మారింది. ఆసిస్‌తో మూడో టెస్టులో 27 పరుగులకే కుప్పకూలిందంటే విండీస్ ప్రదర్శన ఏ విధంగా పతనమవుతుందో అర్థమవుతుంది. ఈ నేపథ్యంలో వెస్టిండీస్ క్రికెట్ బోర్డుపై విండీస్ మాజీ క్రికెటర్ బ్రియాన్ లారా అసంతృప్తి వ్యక్తం చేశాడు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న లారా.. తప్పంతా విండీస్ క్రికెట్ బోర్డుదేనని అన్నాడు. నికోలస్ పూరన్ లాంటి ప్రతిభావంతులను దేశం కోసం ఆడేలా చేయడంలో బోర్డు విఫలమైందన్నాడు. 'తమకు నచ్చిన నిర్ణయాలు తీసుకునే ఆటగాళ్లు చాలా మందే ఉన్నారు. 29 ఏళ్లకే పూరన్ రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను అలా ఎందుకు చేశాడో అందరికీ తెలుసు. ప్రపంచవ్యాప్తంగా ఐదు నుంచి ఆరు క్రికెట్ లీగ్‌లు ఉన్నాయి. అందులో ఆడటం ద్వారా ఆటగాళ్లు గణనీయమైన డబ్బును ఆర్జిస్తున్నారు. అందులో ఎలాంటి సమస్య లేదు. కానీ, నిజాయతీగా చెప్పాలంటే ఆటగాళ్లు దేశం కోసం ఆడేలా వెస్టిండీస్ క్రికెట్ బోర్డు ఏం చర్యలు తీసుకోవడం లేదు. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, భారత్ మెరుగైన విధానాలను అనుసరిస్తున్నాయి. కాబట్టి, మా ఆటగాళ్లు ప్రత్యామ్నాయాల కోసం చూస్తున్నారు. కేన్ విలియమ్సన్, కొందరు సౌతాఫ్రికా ప్లేయర్లు కూడా తమ కుటుంబాల కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నారు.'అని లారా చెప్పుకొచ్చాడు.



## అభిమన్యు ఈశ్వరన్‌కు అవకాశమివ్వాలి
# టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్

ఇంగ్లాండ్, భారత జట్టు మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ జులై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా జరగనుంది. ఈ సిరీస్‌లో భాగంగా ఇప్పటివరకు మూడు టెస్ట్ మ్యాచ్‌లు జరగ్గా లీడ్స్, లార్డ్స్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ విజయం సాధించింది. బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో టీమ్‌ఇండియా గెలిచింది. ప్రస్తుతం ఇంగ్లాండ్ 21తో ముందంజలో ఉంది. దీంతో మాంచెస్టర్‌లో జరగనున్న మ్యాచ్‌లో టీమ్‌ఇండియా కచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో భారత జట్టు కూర్పుపై క్రికెట్ విశ్లేషకులు, అభిమానుల నుంచి పలు విమర్శలు వస్తున్నాయి. అభిమన్యు ఈశ్వరన్‌కు ఇప్పటికైనా తుది జట్టులో అవకాశం ఇవ్వాలని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్, టీమ్‌ఇండియా ఉమెన్స్ మాజీ కోచ్ వూర్కేరి వెంకట్ రామన్ అంటున్నారు. 'అభిమన్యు ఈశ్వరన్‌కు భారత తుదిజట్టులో కచ్చితంగా స్థానం కల్పించాలి. అతడికి వరుసగా కొన్ని అవకాశాలు ఇవ్వాలి. ఈ దిశగా కోచ్ గౌతం గంభీర్ , సెలెక్టర్లు ఆలోచించాలి. తుది జట్టులో స్థానం ఇవ్వనప్పుడు అతన్ని స్క్వాడ్‌లో కొనసాగించడంలో అర్థం లేదు. అతడు ఇండియా ఎ తరఫున చాలా క్రికెట్ మ్యాచ్‌లు ఆడాడు. విచిత్రం ఏంటంటే.. అతన్ని ఇండియా ఎ జట్టుకు కెప్టెన్‌గా కూడా నియమిస్తున్నారు. కానీ టీమ్‌ఇండియాలో మాత్రం స్థానం ఇవ్వడం లేదు' అని రామన్ వాపోయాడు.

## నాలుగో టెస్టులో రిషబ్ పంత్ ఆడుతాడా?
**కీలక్ అప్‌డేట్ ఇచ్చిన కోచ్**

ఇంగ్లండ్‌తో మాంచెస్టర్ వేదికగా జూలై 23 నుంచి ప్రారంభం కానున్న నాలుగో టెస్టులో తలపడేందుకు టీమిండియా సిద్ధమైంది. ఈ మ్యాచ్ కోసం భారత జట్టు బెకెన్‌హామ్‌లో తమ ప్రాక్టీస్‌ను మొదలు పెట్టింది. గురువారం తొలి ప్రాక్టీస్ సెషన్‌లో గిల్ సేన తీవ్రంగా శ్రమించింది. అయితే ఈ ప్రాక్టీస్ సెషన్‌కు టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ దూరమయ్యాడు.

లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో పంత్ చేతి వేలికి గాయమైంది. దీంతో అతడి స్థానంలో ధ్రువ్ జురెల్ సబ్‌స్ట్యూట్ వికెట్ కీపర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. ఫీల్డింగ్‌కు దూరంగా ఉన్న పంత్.. రెండు ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు మాత్రం వచ్చాడు.

తీవ్రమైన నొప్పితో బాధపడుతూనే బ్యాటింగ్ చేశాడు. ఈ క్రమంలో నాలుగో టెస్టుకు పంత్ అందుబాటులో ఉంటాడా లేదా అన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. తాజాగా పంత్ గాయంపై భారత అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్‌డెష్కాట్ అప్‌డేట్ ఇచ్చాడు. పంత్ ఇంకా నొప్పితో బాధపడుతున్నాడని, మాంచెస్టర్ టెస్ట్ సమయానికి ఫిట్‌నెస్ సాధిస్తాడని టెన్‌డెష్కాట్ ధీమా వ్యక్తం చేశాడు.

"మాంచెస్టర్‌లో జరిగే నాలుగో టెస్టుకు ముందు పంత్ తన బ్యాటింగ్ ప్రాక్టీస్‌ను మొదలు పెడతాడు. ఆ సమయానికి అతడు కచ్చితంగా ఫిట్‌నెస్ సాధిస్తాడన్న నమ్మకం ఉంది. అతడు మూడో టెస్టులో చాలా నొప్పితో బ్యాటింగ్ చేశాడు. ఆ తర్వాత అతడి చేతి వేలి నొప్పి కాస్త తగ్గింది.